రామానుజరావు, సోమరాజు.

చింతామణి

ఏలూరు, 1929.

Record no. 164

Rāmānujarāvu, Sōmarāju.

Cintāmaṇi

Ēlūru, 1929.

Record no. 164

SUNDARAYYA VIGNANA KENDRAM
1-8-1/B/25/A, Bagh Lingampalli
Hyderabad – 500 044, Andhra Pradesh, India

Bibliographic Record Target

రామానుజరావు, సోమరాజు.

చింతామణి / సోమరాజు రామానుజరావు.- 2. కూర్పు.- ఏలూరు : కాయలకన్నయ్య నాయుడు అండ్ సన్సు, 1929.

113, 3 p. ;21 cm.

Record no. 164

Rāmānujarāvu, Sōmarāju.

Cintāmaṇi / Sōmarāju Rāmānujarāvu.- 2. kūrpu.- Ēlūru : Kāyalakannayya Nāyuḍu Aṃḍ Sansu, 1929.

113, 3 p. ;21 cm.

Record no. 164

35 mm microfilm

Image placement: IA (IIA) IB IIB Date filming began:

5645

చింతామణి

సోమరాజు రామానుజరావుగారు.

రెండవకూర్పు 1000 ప్రతులు.

ప్రకాశకులు:
కాయలకన్నయ్యానాయుడు & సన్సు,
ప్రొప్రైటర్సు: శ్రీరామకృష్ణా బుక్ డిపో,
బుక్సెల్లర్సు, ఏలూరు.

రాజమహేంద్రవర
శ్రీ సీతారామాంజనేయ ముద్రాక్షరశాలయందు
ముద్రింపబడినది.

1929

 [వెల రు 1—0—0

నోటీసు.

ఈ చింతామణి తాలూకు సర్వహక్కులును మాకు జె
యున్నవి గాన దీని నితరులు పరివర్తనము చేయుటగాని మా
యకుండా ఇతరులు అచ్చొత్తించుటగాని మాగుర్తు
పొత్త[illegible] యితరులవద్ద లభించినను వారిపై మాకు కల
బోయే నష్టమునకు సివిలు, క్రిమినల్లుద్వారా రాబట్టుకొం
మని యిందుమూలమున హెచ్చరించుచున్నాము.

కాయల కన్నయ్యనాయుడు అండ్ సన

22—8—29 ఏలూరు.

ఇందలి పాత్రలు.

పురుషులు.

1 బిల్వమంగళుఁడు—కథానాయకుఁడు.

2 భవానీశంకరుఁడు—చింతామణి ప[illegible]డు.

3 ఖాసింసాహేబు—చింతామ[illegible]ఁడు.

4 వాసుదేవమూర్తి—కథానాయకుని తండ్రి.

5 శ్రీకృష్ణుఁడు—దేవుఁడు.

6 నాగరసేతు—కాశీలోని ధనికుఁడు.

7 నారదుఁడు—దేవర్షి.

8 ఋషులు.

స్త్రీలు.

1 చింతామణి—వేశ్య.

2 శ్రీహరి—చింతామణితల్లి.

3 చిత్ర—శ్రీహరి పెంచినపిల్ల.

4 భగీరథి—నాగరసేతుభార్య.

5 భవాని—భగీరథిచెలి.

చింతామణి.

ప్రథమాంకము

[శయ్యపై సుఖాసీనుడగు బిల్వమంగళుడును ప్రక్కన భారతీయమచేగొని రాధయు ప్ర॥

బిల్వ—ప్రేయసీ! నీవు చెప్పినదానిలో సందేహము లేదు.

కష్టదాయకమయి దుఃఖకారణమయి
సాహసించుటకలేని సంసారజలధి
సదనతియను యానపాత్ర
సృష్టిజేసె బూరుషులకయిశ్రీధరుండు.

(అనుబంధము.)

రాధ—ఔనుగాని పురుషున కనుకూలమగు దాంపత్యము కావలెనుగదా!

బిల్వ—అదియే నేనును తలంచుచున్నాను. గృహచక్రనిర్వహణమునకై పరమేశ్వరునిచే నిర్మింపబడిన భార్యయే యనుకూలవతి కానియెడల, నాతియే భూలోకనరకముగదా!

సీ. పతియింటిలో దనపాదముంచినతోనె,
నిండుకాపురమును రెండుజేసి,
భర్తృసదార్జనపరుడై ననుంగాని,
పొరుగింటియల్లమ్మ పొరువుమెచ్చి

పతియొక్కయాజ్ఞదెల్పగ దానొకటిజేసి,
గయ్యాళివతెలేచి కయ్యమాడి
నాథుడెందులకైనను కోపపడినంత,
శక్తిపోలికలేచి జగడమాడ,
పతిరవంత కఠినభాషణములనాడ
[illegible] నదూక (బరుసులెత్తి)
వరునిప[illegible]ములను గోరికడు పతులున్న
యింటికన్న నరకమే ఘనమ్ము.

రాధ—నాథా! ఇదియంతయు నిజమే —ఐనను..........

బిల్వ—[illegible].....అనియూరకొంటివేటికి చెప్పుచెప్పు—

రాధ—పోనిండు. పలుకుమీరిన ప్రశ్నలున[illegible]

బిల్వ—నీవు చెప్పకున్నను, నీ యుద్దేశమును గుర్తించితినిలే? భర్తలను విసికించు భార్యలేకాని, భార్యలనువిసిగించుభర్తలు మాత్రము లేరాయని ప్రశ్నింపం బోయితివి! నిజమే! లేక పోలేదు.

సీ. పుస్తెగట్టినయంత, పొలంతిని తనయింటి
దాసిగా నల్తిగా దలచువారు
అనవసరంబుగా సతివను జీటిమా
టికి, దిట్టి మిగులనేడ్పించువారు
ధనకాంతలకు దాస్యమొనరింప జంకక
భార్యయన్న నెగిరిపడెడువారు
వారి వీరలతోడ బయటమాటలుబడి
తెగువమై సతినింటం దిట్టువారు
ఇంచుకయు సతిబ్రదుకు భరింపకున్న
కునుమకోమలులను దిట్టి కొట్టువారు

పరులకష్టంబు నెఱుగని పాపమతులు
పురుషులందునగల రధమపూర్ణగతులు.

రాధ—ఐనను, భగవంతునిసృష్టి పరమాశ్చర్యముగదా!

గీ. చారుసుందరవతికి వికారరూపు
నమితసుగుణాన్వితకు జడుండైనవాని
నిట్లు వ్యతిరేకగతులచే నెల్లంవుడు
దేవుండుంగనాతతిని శోధింపుచుండు.

కాని, యీసాధారణసూత్రము నాయందుమాత్రము వ్యతిరేకమైనది. ఏమనిన.

మ. అనురూపంబగు రూప[illegible] విమలసత్యాధీన మాజీ-
బనయంబన్న హితైక చింతనము విద్యాపా[illegible]ల్గు ధీ
జన, [illegible]దావహమైనవాణి; బహుసౌజన్యంబు సౌభాగ్య జీ
వనముంగల్గిన ప్రాణనాయకుని సంప్రాప్తించెగా దైవమున్.

బిల్వ—ఓయల్పసంతుష్టురాలా! ఏల నీవింతలో సంతసించెదవు!
దైవమెవ్వరినెట్లు పరీక్షించుట కెవ్వఱుంగుదురు?

సీ. సత్యవ్రతుని హారిశ్చంద్రావనీశుని
గాటికింగాపరిగానొనర్చె
మంగలిదాని కుమారుడై యొనగిన
మౌర్యుని రాజకుమారుంజేసె
పాతాళభూమికి వైరోచనునిబంపె
నహుషుని స్వారాజ్యమహితుజేసె
ఓడయనంబిని భక్తియుక్తుని గావించె
విప్రనారాయణు విటునింజేసె
దైవగతియిట్టి చిత్రప్రభావములను
గలుగునదికాట మానవుండిలనువీడి

చను వెనుకగాని ధాత్రిపై జనునదృష్ట
గతివిచారింప సాధ్యముగాదుముదిత.

(యవనికాంతరమున కూనరాగము.)

బిల్వ—ఆకూనరాగము మన దామోదరునిదిగా దోచుచున్నది విను—విను.

దామో—[రాగముదీయుచు]

శా. ఓనిష్కైతుక జాయమాన కరుణా యోనిర్వికారప్రభూ!
యోనిర్వ్యాజ పరోపకార సుకృతీ! యోనిత్య యోనిర్మలా!
యోనానాంతరయామి! విశ్వసృజ! విశ్వోపాస్య! విశ్వాత్మకా!
జ్ఞాన [illegible] స్వరూపా! వరదా! సద్భక్తచింతామణీ!

(ప్రవేశించును.)

దీనితల్లిబొజ్జపొక్కిననదుష్కృతఫలము తెలుసుకుతప్పునె దీనికి శనిగ్రహామువలె నా వెంటబడి యేరు దాటి కూడావచ్చినదిగదా!

బిల్వ—దామోదరా! నీవు దుశ్శకునములను, తత్ఫలములను వెంటబెట్టుకొని రానిదినమే లేదుగదా!

రాధ—అన్నా! యిటువచ్చి యీయాసనముపై గూర్చుండుము మేమును, ఆరంభించి యతికాలముకాలేదు కాని, యెన్నడులేనిది నీరాకకింత జాగైనదేమి?

దామో—అమ్మా! నాయవస్థలడుగవలెనా? మీపురాణగోష్ఠి మీరి పోవునని యే-కావలసినంత తొందరపడుచు గడపలోపలికి కాలు బెట్టునరికి—మించిపోయినట్లు మీవదిన తూరుపు వసారాలోనుండి తుసుక్కునతుమ్మినది. వెనుకతుమ్ము ముందుకు వేయిరెట్లు లాభము గదాయని సరిపుచ్చుకొని, నాలుగడుగులు వీధిలో నడచునప్పటికి—ఎక్కడనుండియో పాడుపిల్లి యెదురుగావచ్చినది. అంతటలో లోనన ణుగుకొనుచు లోపలకుబోయి, పడపడ, మీవదినెను పడిదిట్టిధరిం.

చిన యుత్తరీయము గండెమునవయిచి - కాలయాపనమునకయి గడియనేవు చాపపయిన చతికిలబడి మరల, యీయింటి నందుమలుపు తిరుగుదునుగదా!

బిల్వ—(నవ్వి) పోడనే మరియొక దుశ్శకునమా యేమి?

దామో—అందులకు సందేహమా! ఆపాటున కొంప [illegible] ట్లు క్రొత్తకుండ భుజమునబెట్టుకొని, సందులోనుండి చాకాని మంగమ్మ యెదురుగా చక్కావచ్చినది. తగినన్ని మంగళాష్టకములతో దానిని పూజించి, యీదోషము పోవుటకై హరినామస్మరణ [illegible] పాదములు కన్నులు కడిగికొని ఇంక మరింత చాదస్తములోబడిన నీ గ[illegible]రాణమును [illegible]పని యెకాయెకీనడచి యేటిదరికి వచ్చితిని.

బిల్వ—యేటిదరికి వచ్చుటలోగా మరలనేమైన శకునములు కనబడినవా?

దామో—కనబడక పోవునా? కాని నేనుగనుపింపలేదు. ఇక తరువాతసంగతి విను. ఏటివద్దకు వచ్చితిని; ఇంకేయాలస్యములు లేవుగదాయని నేను సంతోషపడుచుండగా, తీరమునకు వచ్చి తీరా చూచునరికి — పడవముండకొడుకు పలాయనసూత్రము చెప్పినాడు.

బిల్వ—అయ్యో! పాపము! బావగారు బహుశ్రమపడినారే!

దామో—పాపము మాటకేమిగాని మీతండ్రిగారు పట్టణమంతయు విడిచిపెట్టి — యేటికవల యిల్లుగట్టుట మాబోంట్లకు మహాకష్టముగా నున్నదిసుమా! అంతట పదిదిక్కులు — ప్రతిధ్వనించునంత [illegible] — అరవగా — అరవగా — ఇటునటు తూలుచు ఏ [illegible]ల్లుపాకనుండియో — పడవవాడు బయటబడి, ఇప్పటికి సన్నేరు దాటించినాడు. కానియేమ

యిననేమిలాభము ! చచ్చి చెడి యేరుదాటిన మాత్రము శకునఫలము మాత్రము తప్పినదిగాదు.

బిల్వ—తప్పక, మరల నిచ్చట నేమి దాపురించినది ?

దామో—ఆలకింపదలచిన పురాణగోష్ఠియం దర్ధభాగము మీఱియే పోయింది గాదా !

బిల్వ—...రా ! విచారపడకు. ముఖ్యముగా నీవు వినదలచిన దంతయు ముందేయున్నది. నిన్న యాపిన పతివ్రతాధర్మమును నేడు పూర్తిచేయుచున్నారు.

దామో—సరి సరి ! ఆ పతివ్రతాధర్మముల కొఱకే నే నింత యాత్రముతో వచ్చినది. అది కొంతయు మిగిలిపోయిన నంతయు అనవసరమే !

బిల్వ—మిత్రమా ! నీవు పురుషుండవయి యుండి సతుల కొఱకు రచింపబడిన పతివ్రతాధర్మములకయి భ్రాంతిపడుచుంటివేమి ?

దామో—అయ్యో ! అమాయకుడా ! అవి యన్నియు నాకొఱకనుకుంటివా యేమి ? పతివ్రతాధర్మములన్న పాప మని చెవులు మూసికొను నాభార్య కుపదేశించు నిమిత్తము.

బిల్వ—ఔను. బ్రాహ్మణనీతి యెప్పుడును పరోపదేశమునకే కాని స్వాచరణమునకుఁ గాదు గదా !

గీ. ఇతరులకు మం దెరుగులుపగ నెల్లవారు
వైద్యశాస్త్రవిజ్ఞాతలై వరలువారె
యితరులకు నీతి చెలుపగ నెల్లవారు
నీతిశాస్త్రవిజ్ఞాతలై నెగడువారె.

దామో—అమ్మాయియా ? తర్వాత మీయాయన, తీపిమాట లానంముతో వినవచ్చును గాని — పురాణపఠనము ముందు కానియ్యి —

రాధ— (చదువుచున్నది.)

గీ. రూపవంతుఁడైయెనఁ గురూపియైన
శ్రీదుడైనను కడునిరుపేదయైన
తప్పు లెన్నక సతి యాత్మధవునియందు
భక్తి నిలుపంగవలయు నార్యోక్తి నెంచి,,

దామో—మిత్రమా ! ఆహాహా ! ఏమి వినసగల పద్యమోయి ! బంగారుతునకలు కాని యివి పద్యాక్షరములు కావు. సావకాశముగా దీనిని చదివి కంఠస్థము చేసి కొందును గాని దీనిసార మంతయు పిప్పి తిన్నగా నా కెరిగింపుము.

బిల్వ—ఏమున్నది ? ఎల్లవారు నెరిగిన యర్థమే ఐనను — అడిగితివి గాన వినుము. పతి, అందగాడైనను, అనాకారియైనను, ధనవంతుడయినను, దరిద్రుడయినను, భార్య యాతని పరిహాసింపక భక్తితో నుండవలెనని నా యభిప్రాయము.

దామో — ఓహోహోహో ! మహాత్ముడు కవి బ్రహ్మ మంచి నీతినుపదేశించి నాడోయి ! చచ్చి స్వర్గమున నున్నాడేమో కాని ప్రాణములతో నుండిన పట్టెడు కలకండ నోటపోయ కుందునా ? మా సోమిదేవి యీ మహాకవి నీతిని వినినా మరల నోరెత్తదు. మా పొరుగింట నున్న మద్ధ్వ పంతుల మూడవ పెండ్లి ముద్దరాలు—లోలకులు డోలకులు—మాటీలు—ఫ్ాటీలు—కంటెలు—కాసులు—వొంటినిండా దిగవేసుకుని, వొయ్యారము చూపుచు, బుట్టబొమ్మలాగున, అలంకరించుకొని, సింహద్వారం చేతబట్టుకొని శ్రీమహాలక్ష్మిలాగ నిలబడితే—మా యింటిలో దానికిగూడా—మనసొచ్చినన్ని నగలు దిగవేయు లేకపోతినని, నాకాపిల్లను చూపించి—నానామాటలూ అనడం మూటిమలు విరవడం—మొగంచుట్లించడం —రొనరొనలు-

విసవిసలు—ఆశృంగారనాటకం మీరుచూచితిరా అసహ్య
పడిపోదురు—చెప్పుకుంటే నాలో నాకే సిగ్గవుతుంది—
నాకన్నులు చీకిరికన్నులట—కాళ్ళు దొడ్డికాళ్ళట—ము
క్కు పొడుముముక్కట—పళ్ళు పాచిపళ్ళట—గావంచా
కంపట—దగ్గరగా మాటలాడిన తెగ తుంపరలట! నన్ను
చూచి పెళ్ళిలోనే, నానాతిట్లు తిట్టుకుందిట! తలెత్తి
నన్ను చూడలేకే చిన్నప్పుడు పెళ్ళిలో తలవంచుకున్నద
ట! పతి కురూపిగానీ—సురూపిగానీ భగవంతుడని పూ
జించాలని, భారతభాగవతాలన్నీ ఘోషించుచుండగా
మీాపాడెగట్టె కింత, జ్ఞాన మొదుకులేవో ఈ పద్యంతో
తేలిపోతుంది.

రాధ—అన్నా! మావదిన చదువుకొని మూర్ఖురాలుకాదే?

దామో—ఈనగమునగము చదువేనన్ను చంపుచున్నది. నీవలె పూర్తి
గాచదివినదయినచో నిక్షేపము తునుకలవలె నుండును. ఈ
కాలపుగాడిదెగత్తరచదువు ఊరివారి కుపయోగింప వలసిన
దేకాని కొంపలోనివారికి కొఱగాదు.

[తెరలో]

నాయనా! బిల్వమంగళా!

దామో—[ఉలికిపడి] తండ్రిగారు పిలుచుచున్నారు. [ప్రకా]అయ్యా
వచ్చితిని. [నిష్క్రమి]

రాధ—మామగారేలనో పిలచినారు.

దామో—ఏలనోయనసేల! నిమ్మకునీరెత్తినటుల సాగుచున్న మన
పురాణపఠనమును మంటిపాలుచేయుటకు- ఒకరిననవలసిన
పనియేమి? నేను బయలుదేరునప్పుడు గలిగినదుశ్శకున
మింతనరకు తన దుష్ఫలము చూపుచునేయున్నది.

గీ. దుష్టశకునంబు చెడుకల, దుష్టజనుల
సంగతియు, చెడుపొత్తం బసద్వ్యయంబు
దుష్టగ్రహమును, తమనైజదుర్గుణముల
నిచ్చకైనఁజూపక తప్పింగాంచబోవు.

రాధ—అదుగో! వచ్చుచునేయున్నారు.

బిల్వ—(ప్రవేశించి) రాధా! నేటికి పురాణముఁగట్టిపెట్టుము. నేను
సత్వరముగా కార్యస్థానమున కరుగవలెను. తొందరగా
దుస్తులు తీసియిమ్ము.

దామో—అయ్యోవిపరీతమా! పూర్తిగా భుక్తాయాసమయినఁ దీర
లేదు. పొద్దుగ్రుంకిలేదు. అప్పుడే యంతదొందరపని
వచ్చినదా?

బిల్వ—తొందరయేమియును లేదు. వృద్ధులైన తండ్రిగారికమీాద
వ్యాపారగోష్ఠి మానివేసి తన్నిర్వహణమును తనయుడ
నయిననాపైనుంచి, తాము విశ్రాంతిగైకొనఁదలచినారు.

రాధ—ఒకవేళ మీాకధికశ్రమ కలుగదుగదా!

బిల్వ—వెఱ్ఱిదానా! శ్రమయనిననెట్లు?

ఉ. ఎన్నడు కార్యభారము వహింపగ మానిసికీవచ్చునా
నన్నుయెఱింగి పెద్దలభుజంబుననుండి భరంబుదించి తా
నన్నియుమోసి పెద్దలకు నంచితమోద మొసంగువాఁడె తా
నెన్నఁగ పుత్రుఁడౌ బెరుగవే భరమంచు తలంపవచ్చునే.

దామో—(లేచి) సరిసరి! ఈనీతియు నాజీవితమునకు సరిగాసరిపోయిన
దనినమాటయే! నేను నాబాల్యమున నాతండ్రిగారికి,
చేతనైనంత విశ్రాంతిని గలిగించితిని. ఆయనగారు నవ్యం
చేసికొను కుంట్లుపగులఁగొట్టి స్వయముగా పొడుముచేసు
కొను శ్రమతప్పించి చెన్నపట్టణంపణ్ముగం ముక్కుపొడి

కొనునట్లు చేసినాను. అంగవస్త్రములు గోచులుగా చింపి తడిపి యుతుకుకొను కష్టమునుతప్పించినాను. పంచాంగములు గాలిపడలుగా చింపి లోకులకు ముహూర్తములు పెట్టు కష్టమునణంచినాను. మిత్రమా! బిల్వమంగళా! సరే కాని—

క. వెలసానినిగాంచి పురుషుడు
కులసతి నెడబాసినట్లు గురుభారము పై
నిడుకొని పురాణపఠనం
బెడబాపెదవేమొ ప్రాణహితుడా సతముగ్.

బిల్వ—మిత్రమా: ఎంతమాటాడితివి?

గీ. అడుసున జరించుచుండియు నంటరాక
పొరలుచుండిన కుమ్మరపురువుభాతి
ధరణి లౌకికవృత్తుల దిరుగుచున్న
కాని తన్మగ్నతను కాంచఁదగునె నరుఁడు

మన పురాణపఠనము చెడునని భయపడకు దీనిని రాత్రులకుమార్చు కొందము.

దామో—ఇది నాకును వీలుగా నుండును.

(అందరు నిష్క్రమింతురు)

ప్రథమాంకము సమాప్తము.

చింతామణి.

ద్వితీయాంకము.

[శ్రీహరి, చింతామణి ప్రవేశము]

[అనుబంధము 2]

శ్రీహ—అమ్మాయీ! ఆమాటకేమిగాని, పదిసార్లు వాగినను, నామాటపాటిసేయకున్నావేమి?

చింతా—ఏమాటమ్మా!

శ్రీహ—ఈవీణ్ణినింతటితో విడ్చివేయుమనియెన్నిసార్లు చెప్పినాను.

చింతా—ఎవరిని? భవానీశంకరునేనా?

శ్రీహ—కాదామరి! నీకు దినదినమును క్రొత్తయే.

చింతా—నీమాట నిజమేకాని, అమ్మా! అంతసొమ్ము మనకర్పించిన వానిని, అకస్మాత్తుగపొమ్మనలేకున్నానమ్మా! నీవేఆలోచించు.

సీ. వాలుతూపులవంటి వాలుచూపులఁబిన్న
నాటనె హృదయాన నాటినాను
ప్రథమమాసమునందె వలపుమాటలచేత
మంచిమాన్యమ్ము లమ్మించినాను
రహిమించు మేల్బనారసుచీరలకునయి
మేడ వేలమున నమ్మించినాను

అమృతఫలాన్వితంబంటుమామిడితోట
మెల్ల విక్రయముఁ జేయించినాను
ధనముగలిగియున్నయనుకూలగతినుండి
యిప్పటిల్లువదలి యేగుమనఁగ
నెట్లు నోరువచ్చు, నింతధనమెట్లు
దక్కు న్యాయబుద్ధిదలఁపుమమ్మ !!

శ్రీహ—నీదగ్గరనున్న మొత్తకత్తమే యిది ! ఈచిదంబరసీతులే నిన్ను చెరుపుచున్నవి. కాక సేవించుక తెలివిగల్గి మెలఁగిన నీపాటికి లక్షలు గణించియుండకపోదువా అమ్మాయీ!

గీ. ధనము నిలువయున్న దనకి కీటునిమన
దలను దాల్చి పూజ సలుపవలయు
విత్త మించుకంత కీటునెడలోపింప
గుక్కనట్లుకొడలఁగొట్టవలయు

చింతా—అమ్మా ! నీవు సానెరికము చేయునపుడిట్లే చేసితివా?

శ్రీహ—అమ్మా ! నాసానెరికము సంగతియా?

సీ. ఎంతలోభియయిన స్వాంతమున్ కరిగించి
వందలు వేలు చేనందినాను
పెద్దపులినిఁబోలు భీకరాంగునినైన
బయటకుక్కనుఁ జేసి వదలినాను
లక్షాధికారియానక్షీణధనునైన
క్షణములోన ఫకీరు సలిపినాను
నిష్ఠాగరిష్ఠుఁడౌ నీతిశాలికినైన
నట్టెమెంగిలి నోటఁ బెట్టినాను
హస్తమున నుంతద్రవ్యమున్నంతసేపు
ప్రేమవన్నుఁ గురిపించి, పేదనైన

వెంటనే వాని బయటకు గెంటివేసి
భద్రగిరి యరణ్యములకుఁ బంపినాను.

చింతా—అమ్మా ! ఇంతవఱకు నేనును, నీకెంతమాత్రమునుఁ దీసి పోలేదుగాని, నేను సంపాదన నారంభించునరికి మన యింట, పూరిపుల్లయైనలేదు ; అమూల్యమైన నీసంపాదనమంతయు నేమైనట్లు ?

శ్రీహ—నావలనవచ్చిన రవంతలోపమదియొక్కటియే ? అమ్మాయీ ఒకప్పుడు నాకొక పిసినిగొట్టువీసుగ దాపురించినాఁడు. వానినుండి సులభముగా ధనము సంగ్రహించుటకు మార్గముగా వానికి త్రాగుడు నేర్పవలసివచ్చినది. వానికి నేర్పినప్పు డాత్రాగుడంటువ్యాధివలె నాకును నంటుకొనినది. తుదకు వాడు వదలినను, వానికొరకు నేర్చినసారాయి వదలినది కాదు. అందుచేత సంపాదించినదంతయు సారాబుడ్లకు చెల్లపోయినది.

చింతా—ఇంతేకాక, వయసులో నెంతధనార్జనము చేసిన నేవేశ్యకథనైన వార్ధకమున నెరనియేగాని నిలువయుండదను శాపమున్నదంటగాదా !

శ్రీహ—పూర్వకాలమందేమోగాని యిప్పు డాశాపము చెల్లుబడియగుటలేదు. పూర్వపువిటులు, ఈడుమీరినవేశ్యపొత్తున కేగువారుగారు. ఇప్పుడో రసజ్ఞానహీనులగు రసికోత్తములు నేనవేలు ప్రిబలి కస్తూరితిచే కడ కెనుబదియేండ్లదానినైన వదలక వలపునీర్చుకొనుచున్నారు. ఇప్పు డీగొడవతో నేమిపనిగాక, యీనిర్భాగ్యుఁడేడి ?

చింతా—ఈపూట యెవరినో లెక్క బకులడుగగా నీదినమున తప్పక యిచ్చెదమన్నారట ! అందుల కరిగినారు.

శ్రీహ—వట్టిది. వట్టిది. ఈయూరిలో నీనిర్భాగ్యదేవతకింకను, అప్పి
చ్చుటకు మిగిలిన యభాజనుడెవ్వఁడుచెపుమా ! దొరికిన
చోట్ల నెల్ల నిదివరకే తుడిచిపెట్టినాడు. ఇది నిన్ను మో
సముచేయ వెదకిన క్రొత్తదారివలె నున్నది. గాని, నాకు
నమ్మకము లేదు. కాకున్నను, నీకింత తెలివిమాలినతన
మేమి ? ఇన్నినాళ్ళొక్కనితో నీసరసములేమిటి ?

చ. ఒకనికి నొక్కనాటనె తిలోదకమిచ్చి మరొక్కబేరమున్
బ్రకటముగాగ జూచుకొను వారిజగంధిదెకా యదృష్టమూ
రకమనసిచ్చినట్టు లనురాగము జూపుటెకాని, వేశ్యలా
యిక జగమెల్ల హైమరిచి యీగతినుంట సరోజలోచనా.

ఇంతేకాక

ఉ. ప్రాయమెప్రాణమైన ధనభామిని, ప్రాయము మీరకుండగా
నేయువివేకునైన ధనమే ఘనమాగతి, జేరదీసియే
మాయలచేతనైన మటుమాయముజేసి ధనంబులాగి య
న్యాయమొ న్యాయమో యతని నావలకంపుటె శ్రీయమ్మరో!

చింతా—అమ్మా ! ఈపాఠములన్నియును నాకు కలకాలము నేర్పు
చున్నవేకదా ! మరల నిప్పు డీమంత్రాంగ మెందులకే ?

శ్రీహ—మాటిమాటికిఁ జెప్పినదే చెప్పుచున్నను మైమరవు మాన
వమ్మాయీ ! అందులకై యింత యారాటపడవలసి
వచ్చుచున్నది.

గీ. ఇతరురసపాన మొనరించి, యొలమిఁ బిప్పి
యావలను బారవైచెడునట్టిరీతి
విటుని సకలముఁ బీల్చి పిప్పియైన
బీదనరను నావల గెంటివేయవలయు !!

నీకు సాధ్యమగునా నేడే యావల కాపీనుగను సాగనంపుము. సాధ్య

ముకాదా చల్లగా నాకు వదలుము క్షణములో శంకరగిరి మన్యములు
పట్టించెదను.

చింతా—పెద్దదానవు నీకెందుకంతశ్రమ! ఆపాట్లేవో నేనేపడెదను
గదా!

శ్రీహ—సరే! నేనిఁక వెళ్ళెదను. (నాలుగడుగులు వేసి) అవునుకాని
అమ్మాయీ! చెప్పవచ్చినమాట చెప్పనేలేదు. [మరల వె
నుకకుతిగ్గి) గులాబ్ సాహెబుకొడుకు ఖాసింసాహెబుమన
వీధినీదినము మరిమరి తారులాడినాడునుమా!

గీ. భువిని వరుపు జబ్బుపుట్టనివాడెవ్వ
డారనారివీథిఁ జేరఁబోడు
కడకుఁజేరియున్నఁ గన్నెత్తి చూడఁడు
చూచువాఁడు కొంపజొచ్చువాడె.

ఈమధ్య నీతఁడు మంగతాయి యింటి చాయల మరి మరి తిరు
గుచున్నాఁడట! తండ్రికిరోగమువచ్చి తల్లడిల్లుచుండగా
మంగతాయియింటిలో కుమారుడు మదనాలాపము లాడు
చున్నాడట!

చింతా—ఔనౌను. నేను సంగతియంతయు విన్నాను. అందులకే
మొన్న పెద్దమేడలోజరిగిన పెండ్లి మేజువాణిలో కొంచె
ము కొంగుతగిలించినాను. ఈదినమున నీతిరుగుడు కదేకా
రణమైయుండును.

శ్రీహ—అమ్మాయీ! చూచితివా! మేళములవ్రేలాడు పెంతయు
న్నదో! ఈసారి యాతఁడు మరల నీవంకకువచ్చి నప్పుడు
నీకెరింగించెదను. మేడమీదనుండి కొంచెము మొగము
చూపింపుము. ఊరక నట్టిమొగము చూపించిననేమి ను
లాభము లేదునుమా!

గీ. తక్కు తళుకున రవ్వంత తారవలయు
నవ్వు చూపుతూపుల నెద నాటవలయు
దగ్గి వెనుకకు రవ్వంత తగ్గవలయు
నరసులను పజ్జకీడ్చెడు జాడలివ్వి

చింతా—అమ్మా! సరేకాని గులాబుసాహేబు మనయింటికి వచ్చుచున్నాడనుమాట యాతఁడెరుగడు కాబోలును. యెరిగి యుండిన తండ్రికొడుకు లొక్కచోటికి వచ్చెదరా!

శ్రీ—ఎరిగిననేమితే! ఇప్పుడాయెగ్గుసిగ్గులు వావివరుసలు మనతో పాటుగా మనయిళ్ళకు వచ్చువారికిని తీరిపోయినవి?

(చిత్రప్రవేశము.)

చిత్ర—అమ్మా! ఎవరో సాయిబుగారంట అక్క యున్నాదాఅని అడిగాడు. పై మేడమీద యున్నాదన్నాను.

శ్రీహ—సరేనే! తెలిసినది, అమ్మాయీ? అనుకొన్నంతలో నతడును వచ్చినాడు. నేనుపోయి తీసికొనివచ్చెదను. నీవుకొంచెము శృంగారించుకొనుము

చింతా—కటకటా! ఈకొత్తమిడుత కెంతలోనాయువు మూడినది.

గీ. పడుచుఁదనమును ధనమును భావమందు
వెర్రివెర్రి వికారముల్ వేనవేలు
గల్పనము చేసి మైక్యంబు గానొనర్చి
సానికొంపకునీడ్చు పెజ్జాలమగుచు

చిత్రా! ఇక్కడనొక సోఫాయును రెండు కుర్చీలును బడ వేసి, పళ్ళెములో తాంబూల ముంచుము. అగరువత్తులుతీసి వెలిగింపుము.

చిత్ర—సరే—అక్కయ్యా! సరే!! (నిష్క్రి)

చింతా—[నిలువుటద్దముదరికిపోయి అలంకరించుకొనును.]

[శ్రీహరికాసింసాహేబు ప్రవే,,]

శ్రీహ—బాబూ! మిమ్మల్లను మేజువాణిలోనో ఎక్కడనో చూచిందట! రాత్రింబవళ్ళు ఒక్కటేకలవరింతలు.

ఖాసిం—హారే! మామీద మీదీచింతామన్కి హంతాహోషక్ హై నాకీయిన్నిరోజుల్ తెల్వనేలేదు. తెల్సివుండెతో రెక్కకట్టుకొనిమీదీపాదాల్కాడా వాలివుండేదాన్కి షంషెయం యొందీ హండీ హత్తాగారూ.

శ్రీ—ఏదీ! ఎన్నిసార్లుతిరిగినా మీదర్శనమే కాదాయెను.

ఖాసిం—సింతామణీ! మాకీధగ్గర్కి వొచ్ఛిఖూకో! నీకీపికర్ యెందీకావోయ్ !

శ్రీహ—ఏమున్నది నట్టిచేతులతోవచ్చి కూర్చోలేక సిగ్గుపడుతున్నది కాబోలు. అమ్మా; నీకు సిగ్గెందుకే; సాహేబుగారిదగ్గరా; నగముసగము చనువులు దగ్గఱకూర్చొని రెండువుంగరాలు పెట్టుకొంటే వద్దంటారాయేమిటి?

చింతా—(నవ్వుచుదగ్గఱకూర్చుండును.)

ఖాసిం—[ఉంగరములొకటొకటిగాతీసి చేతికిపెట్టి]
అభీదేఖో; అంగూట్ నీదీహాద్మే హెంతా జగ్‌జగ్ మెరుస్తావుందో, ఏదీ, ఏదీ, వొక్టీముద్దు?

చింతా—[రహస్యముగా] ఉండండి, మాఅమ్మవున్నదన్నా యెరగకుండా, ఏమిటాతొందర;

ఖాసిం—అమ్మా బొమ్మా మాకీజాంతనై, మైహలుంపబ్లికునేకాం కర్నేవాలా.

శ్రీహ—అమ్మా; అవతలితనోవు తీసివున్నది. వేసొస్తావుండు.

[నిష్క్రమించును]

ఖాసిం—(ముద్దుపెట్టుకొని) వారేవా; చింతామణీ కాంఛుమాచీనీకా జమా?

చింతా—సాహెబుగారి కాస్త సరుకలవాటుందా యేమిటి?

ఖాసిం—సింతామణి కానాక్‌యే బాస్‌మార్‌దియాక్యా

చింతా—అయితే వుండండి, మాయింట్లోకూడ కాస్త రుచితగిలిస్తాము

ఖాసిం—హారే; మీరుకూడా మాతోటివముంగా పనీనేఖాత్ మజా
ఔర్ క్యా?

చింతా—మాకలవాటులేదండీ?

ఖాసిం—ఐతేమీ దీఘుర్మేధారూ యొందుక్ జమనేసీహాక్?

చింతా—మీబోటి సరసులు వస్తారనే !

ఖాసిం—అబ్బా;

చింతా—[నిష్క్రమించి సారాబుడ్డి తెచ్చును]

ఖాసిం—అరే సింతామణి; నీకీకూడా కొంచెంతాగందే మాకీ ఖుషి
లేదూజే;

చింతా—ఎందుకులెండి, నాకలవాటులేదు

ఖాసిం—అల్లాతోడు చెప్తా; ఝూటామాటాకైకూ,

చింతా—మీరు చచ్చిపోయినట్లండి;

ఖాసిం—హేహేహేహేహే? అబ్బా; అబ్బా ఇప్డా మాకీనమ్కం
ఖుందిరిది.

చింతా—(గ్లాసులో వేసియిచ్చును)

ఖాసిం(త్రాగి) వా; వా; మందిఅవ్వల్ సరుక్ తెప్పించినావ్
ప్యారీ;

చింతా—మీరు, నగలవర్తకులని విన్నాను.

ఖాసిం—సానీయిన్నమాట సందేహం లేనిమాట, నీకీకావలాఅంటే
ఇదీనూడూ; మోతీ కామాల్ పాంచ్‌హజార్ రుపీయం
ఇస్కీదాం

చింతా—(మెడలోవేసుకొని) నా మెడకిది చాలాఅందముగా వుంది

సుమండీ సాహెబుగారూ.

ఖాసిం—అంధంగావు డెకో. అలాగేవున్ని

చింతా—మాఅమ్మకు చూపించినాను.

ఖాసిం—సీదీఖుషీ ! మాదీసబ్

చింతా—(నిష్క్రమించును)

ఖాసిం—(ఆవలించుచు పరుండి)అప్పనా—తనామనా—మారోరిబై
రన్నా—మారోరి బైరన్నా—లాగోరిలంచాఅన్నా—అప్ప
న్నా—(నిద్రించును):

(శ్రీహరి, చింతామణి, ప్రవేశము)

చింతా—అమ్మో! ఈపంద తొలిసారికే మందుకై పోయినాడు. త్రాగి
నిద్రకు బడినాడు వీడు నగలవర్తకుడట ! ఈముత్యాల
హారమును ఉంగరములును యిచ్చినాడు.

శ్రీహ—సరే ! వీనికిక మనయింట సారాబుడ్డియే సాని. ఆవల భవాని
శంకరుడు వచ్చినట్లున్నాడు. అనుమానపడకుండ చూడు
డబ్బేమైన తెచ్చెనేమో అడుగు. నేనీశవమునకు కాపలా
యుండెదను.

చింతా—(నిష్క్రమించును)

శ్రీహ—అమ్మాయి యుండెనా అనుమతింపదు. ఈపందవస్తువులు
నేనపహరించెదను (జేబునవరించును.)

ఖాసిం—(కలువరించుచు) సింతామణీ ! చింతామణీ !!

శ్రీహరి—(సారాయిచ్చును)

ఖాసిం—వారెవా ; దారూ. (త్రాగిపడిపోవును)

శ్రీహ—(నగలపహరించును) [తెరవాలును.]

చింతామణి.

తృతీయాంకము.

[చింతామణియుద్యానమున భవానీశంకరుఁడు చింతామణి ప్రవేశింతురు]

భవా—కల్యాణము నాడు........కాదు.........కాదు...... కన్నెరికమునాఁడైనను లేచి షోకు చేసినావే; ఏమిటి క్రొత్త సంగతి ;

చింతా—క్రొత్తసంగతి, క్రొత్తసంగతి కేమున్నది? క్రొత్తవిటకాండ్రు వచ్చినారు; క్రొత్తబేరముల కాశించి క్రొత్త షోకు చేసికొని కూరుచున్నాను; తెలిసినదా?

భవా—ఒక్కమాటకే యూరంత కోపము చేసికొనకు. కొంచెము శాంతించి జవాబు చెప్పవచ్చును.

చింతా—మీమాటలు సరసముల మణులును—నామాటలు—విరసముల గనులును కాబోలును—చాలు చాలు—నాలుకదివరకు వచ్చు మాటలో నొక్కటి సూనృతము లేదు గదా; ఈపూట నెవ్వరో ధన మిచ్చెదరని చెప్పుటచేత పోనీ మామునలిదాని గోల మాన్పి యీదినమైన నానందముగా నుండవచ్చును గదా యని గంపెడంత యాశతో కలిగిన చీరలలో మంచిది కట్టుకొని కూర్చున్నందులకు

గదా నా కీప్రతిఫలము—ఐనను ఆమది నిజమాడినను అబద్ధముగనే యుండును.

గీ. నమ్మకొను నాతఁడే తన నాథుఁడును
నెమ్మదిఁ దలంచి ప్రాణమానమ్ము లెప్ప
దర్పణము జేసినను గాని యువనిలోన
కాంత వాక్కులందున నమ్మకమ్ము సున్న.

భవా—ఆ! ఆ!! ఎన్ని గుండెలు పెట్టుకొని, ఏయభాదనుడు నిన్ను నమ్మకున్నవాఁడు! అట్టి నీచుఁడు హతమై పోవును. ఊరక నవ్వులాటకేవో యన్నంతనే దానినే పాటిజేసి, తగవు పెంచెదవేమి?

చింతా—మన నవ్వులు మన కానందకరములే కాని, మాటఁబడువారి కెంత మనఃక్లేశముగా నుండునో సూచించుకొనవక్కఱ లేదా?

భవా—పోనిమ్ము. నామాటయందు తప్పున్నచో తరువాత దండింపవచ్చును; గాని ఒకమాటకును కోపము లేకుండ జవాబు చెప్పెదవా?

చింతా—అడుగువానికి సవబున్నచో నాగ్రహ మేలవచ్చును.

భవా—సుబ్బిసెట్టి యెందుకు వచ్చినాడు?

చింతా—ఇంకేమి? కావలసినంత సొమ్ము కనుపులో నుండనేయున్నది. ఈదిక్కుమాలిన సంగతులు మీకు చెప్పువా రెవ్వరు?

భవా—నాకొక రేల చెప్పవలెను. నేనే చూచినాను సింహద్వారమున వచ్చినచో శ్రీహరి కంటఁబడుదు ననుభయముచేత దొడ్డితలుపు త్రోయునప్పటికి—లోపలినుండి సుబ్బిసెట్టియు బయటనుండి నేనును ఒక్కచోటనే తటాలున తారసిల్లినాము. అంతట అతనిని జూచి నేనును, నన్నుఁ జూచి

యాతఁడును తెల్లబోయి యెవరి దారిని వారము చల్లగా జారినాము.

చింతా—(తనలో) ఇతఁడు నియోగిబిడ్డ. ఆవలించిన ప్రేవులు లెక్క పెట్టగలవాఁడు. నమ్మిపెట్టి కోమటి—గొంతు కోసినను కోమటిబిడ్డ నిజము చెప్పఁడు. ఈఘట్టము తప్పుకొనుట చిక్కు—ఇప్పుడు చక్కనిభోగము కప్పదాటువేసి తప్పుకొనవలెను. (ప్రకాశముగా) ఆమాట నన్నడుగనేల? అతనినే యడుగలేకపోయినారా?

భవా—అడుగగా—మేళమునకు వచ్చితినని మెతక జవాబు చెప్పినాఁడు.

చింతా—ఏదో జవాబు చెప్పినాడు గదా; ఆమెతకజవాబునకు నేనేమైన నతుకు వేసెదనేమో యనియా నన్నుఁగూడ నడిగినారు. మీకు సందేహమేమి?

భవా—చెప్పిన కోపము వచ్చునేమో యని .....

చింతా—కోపము వచ్చుటకు నాయందేమైన పాపము కనిపెట్టినా?

భవా—ఆమాట చెప్పితివి గనుక, నిర్భయముగా నిప్పుడు చెప్పెదను. మేళమునకు వచ్చినవాఁడు సింహద్వారమున నడుగక—దొడ్డితోవ ఖర్మమేమ యని తొందరపడి సంశయించిన మాట నిజము.

చింతా—ఆసంశయమును అతనివలననే నివృత్తి చేసికొనలేకపోయినారా?

భవా—ఇంతలో బాల్యమిత్రుఁడొకఁడు కనబడి, నాతో సంభాషణము సాగించుటచే నావకాశము లేకపోయినది

చింతా—అట్లయిన నాసందేహము నావలననే తీర్చుకొనుడు—మీఖము మాటలాడదలచి మేడమీదికి వచ్చినవాఁడు వచ్చిన

మాట వదలిపెట్టి అధిక ప్రసంగముల నారంభించినాఁడు. ఆవరణ కనిపెట్టి మాయమ్మ తోట జూపింతునను మిషపెట్టి దొడ్డితోవను సాగనంపినది. మీరు నమ్మినను నమ్మకున్నను జరిగినవృత్తాంతమిది.

భవా—అయ్యో అమాయికురాలా; నీమాట నాకిప్పుడు నమ్మకము లేదని యిప్పు డిట్లడిగెదవు? నీమాట నిజమని నాకొకే నమ్మకము!

చింతా—మీకే కాదు. ఈయూరిలో నెవ్వరికైనను నాయందట్టివిశ్వాసమే కలదు. చింతామణి వేశ్యాజన్మ మెత్తవలసినది కాదని పిన్నపెద్దలందరు ననుకొనుటకు నామాట నిలకడయే కారణము.

భవా—ఎవ్వరి మాటయో యెందులకు చెప్పెదవు?

చ. వెల చెలు లెంద రీవుకెని వేరు ప్రతిష్ఠల వాసిగాంచు వా
రలు గల రందరుఁ మదిఁ గరంగగ, పూరుష చిత్తవృత్తులన్
దెలిసి చరించిరే! ధనము దెమ్మని వేపుచు వందలాదిగా
వలపుగలట్లు గుంజుకొనువారలె కాని మదేభగామినీ!

చింతా—ఎంతమనసిచ్చి సంచరించినను వెలకాంత కులకాంత కాజాలదు గదా;

కం. భువి నాటవెలది యనినం
గవులకువలె నందరకును గడు సులభంబౌ
వివరింప గ్రామకరణము
ప్రవిమలయగు గణకప్రీతి పాతలగుదురే.;

ఈగొడవలకేమిగాని, మీరరిగినపని యేమైనది?

భవా—ఏమని చెప్పుదును. కలిగినవాడు కాలుకదుపునప్పటికి పెద

వానిప్రాణము పోయెనన్నమాదిరిగానున్నది. ఐశ్వర్యవంతు
లు—తిరుచుగా—

గీ. కనులు దెఱచియు బీదలఁగానలేరు
చెవుల రెంటను దీనార్తి చేరఁబోదు
అట్టి రోగపీడితులనమాశ్రయించు
వారు, జ్ఞానవిహీనులౌ వారుగారె.

చింతా—ఈచావుకబురు నాకుచల్లగా జెప్పవచ్చితిరని మొదటనేయను కొంటిని.

భవా—ఇప్పటికిది చావుకబురేకాని రెండుమూడు దినములలో నిప్పుడువచ్చినకబురునకు ప్రాణముబోసెదను.

చింతా—వచ్చినదానికింకేమి ప్రాణముపోయుదురు. ఇదివరకు రేపు రేపని గడుపుకొనుచువచ్చి నేడు రెండు త్రోవలుసుఁ జేర్చితిరా;

భవా—కాదు నామాటవినుఁ. ఇదివరకు రేపు రేపన్న హీనుడు నేడు బండిచక్రముచుట్టినాడు.

చింతా—సరే; ఇంకను వినునదేమి? నావల్లకాదు. అంతట మీరింకొక హీనునాశ్రయించినారు. వాడు మరికొన్ని రేపులు గడపి తానొకబండిచక్రమును చుట్టినాఁడు. అవియన్నియు దెచ్చి మీరు మాయింట నలంకరింతురు కాబోలును. అంతేనా

భవా—ప్రారంభమునసే నాపలుకులు పొంతముగానీయకుండ సాధించిన నేమనఁగలను.

చింతా—నా సాధింపులచేమి? మధ్యాహ్నమునుండియు మాయమ్మ నన్ను సాధించినమాటలకు మానవతినైనచో నూయియో గోయియో చూచుకొనును. ఇక నేనామునలిదాని గోలపడలేను. రేపటినుండి నాయాశ వదలుకొనుడు

భవా—చింతామణీ! అంతమాటాడిన నాజీవములు ధరింపగలనా?

(అనుబంధము 8)

ఉ. బాంధవసంతతి న్విడచి ప్రాణములొగ్గెను నాప్తకోటినం
బంధముగూడమానుకొని, భార్యను బూర్ణముగాత్యజించి, వే
మాంధుఁడనై త్వదీయ చరణాబ్జ యుగంబును నమ్మినాడనో
సింధురయాన నీవునెడ జేసిన ప్రాణము బాయుచుందునే

చింతా—[తనలో] ఇట్టివాక్యము లిదివరకెన్నియైనవో. ఇక నెన్నికానున్నవో! [ప్రకాశముగా] నాయందే తప్పేమో పెదరా! ఈనెలలో మీరేమైన నిల్చితిరా!

భవా—యేమిచేయుదును. కానిరోజులువచ్చి కానికైన చెల్లకుండనున్నాను. ఇన్నంతకాలము వేచించితినా?

సీ. తాతలనాఁటిక్షేత్రము లమ్మి వేలకు
వేలుగా ద్రవ్య మర్పించినాను
సుక్షేత్రమైన విశుభ్రభమా మాగాణి
నీపేరుమీఁదుగా నిలిపినాను
కులకాంత మెడలిపైఁ గల సువర్ణంబెల్ల
వుస్తెవినా తెంపి పోసినాను
నాతండ్రితాతలనాటి సౌధమునమ్మి
నీమేనభూషలు నింపినాను
నాల్గుమారులు నాభాగ్యనల్లమందు
నూనెమ్రింగి మృతిని జెందబూనుకొన్న
వినియు వినుపించుకొనవట్టివిధముగాగ
విసువనైతిని నీపయి వెఱ్ఱులెత్తి.

చింతా—[తనలో] పాపమిదియంతయును నిజమే! కానినేనేమి చేయగలను? [ప్రకాశముగా] నేనుమాత్ర మిన్నినాళ్ళును నీకే మియవిశ్వాసి నైతిని?

సీ. తనకున్న సిరులెల్ల ధారపోసిన యట్టి
కోటిరెడ్డిని వెళ్ళఁగొట్టినాను
నేనన్నఁబడిచచ్చి నిఖిలమర్పించిన
బావిరెడ్డిని పారఁదోలినాను
అడిగినధన మెల్ల గడియలో నిచ్చిన
సింహాద్రికే స్వస్తిఁజెప్పినాను
మనమున్న యీసౌధమును వ్రాసియిచ్చిన
పెద్దిశెట్టికి సొడ్డుపెట్టినాను
ప్రతిదినము క్రొత్తసరసులు ప్రాపకమ్ము
గోరుచు మ్రోలఁదిరిగిన కుక్కలట్లు
కాంచి మాయమ్మ యెంతసాధించుచున్న
నీదుప్రాపకమందెనే నిలచినాను.

భవా—శ్రీరామరామ! నేనెన్నఁడైన నీవు నాకు లోపము చేసితివంటినా? నీవేయన్నమాట యేమి; పాపము మీయమ్మమాత్ర మెన్నఁడైన నణుమాత్రము దూషించియెరుగునా? దినములు తల క్రిందుగా నున్నప్పుడు దేనినైన సహింపవలసినదే! అదిగాక సముద్రమున నుప్పెనవచ్చుటకు పూర్వము కొంతతీతనవాజముగదా! ఇది నాదురదృష్టమునకై వచ్చిన దరిద్రకాలమేమో! కాకున్న నీనాతఁడేల నకస్మాత్తుగ తారసిల్లును?

చింతా—ఆతారసిల్లినదెవ్వరు?

భవా—ఈమాట నేనిందాకనే చెప్పబోయితిని. కాని నీవు సాగనీయ

లేదు. నాకేపూట బిల్వమంగళుఁడు తారసిల్లినాడు

చింతా—బిల్వమంగళుఁడనగా నెవ్వరు?

భవా—ఏటియావల నూతనముగా యంత్రశాలలు కర్మాగారమును నిర్మించుకొని, నివసమున్న వాసుదేవమూర్తిగారి పుత్రుఁడు.

చింతా—[స్వగ] ఏమిచిత్రము! ఇతఁడీమాట చెప్పుచుండగా నాశరీర మొక్కమారకారణముగా జలదరించినది.

ఆ. ఇంతయేని వలపు నెరుగని నామది.
కళవళంబునందె గడియదాక
పులకలొక్కమారు బొడమెను చెక్కుల
నొడలు జలదరించె నొక్కగడియ

[ప్రకాశముగా) అజానుబాహుఁడై ఎర్రనిస్ఫురద్రూపము గల యాయనయేనా?

భవా—ఔనాయనయే; కాని నీవేమెఱుంగుదువు?

చింతా—పూర్వమొకసారి శ్రీరామనవమి యుత్సవములలో చూచితిని; కాని రొక్కమేపాటి యుండును?

భవా—అరువదిలక్షల స్థితియుండునని వాడుక. నలుబదియైన నుండక పోదని నానమ్మకము. చిన్నతనమందీ బిల్వమంగళుఁడును, నేనును, ఒక్కచో చదివినవారము. విశేషించి మిత్రులము అదినములలో

గీ. ఒక్కచో నాట; శయనింప నొక్కచోట,
యాడినను నొక్కమాటగా నాత్మయొకటి
దేహములు రెండనెడురీతిఁ దిరిగినాము
బిల్వమంగళుఁడును నేనుఁ జిన్ననాట

చింతా—ఇంతటిగాఢమిత్రులగు మీరిరువురును మొదట విడిపోవు టెట్లుతటస్థించినది.

భవా—తెలుగుచాలించి యాతడు దేవనాగరిలోను, పాఠశాల చాలించి నేనుపణ్యవీథిలోనుఁ బ్రవేశించుటచేత నేటికి మేమన్యోన్యమానవాలుపట్టుటే కష్టమగునంతదూరమువచ్చినాము. అతనితండ్రిగారీనడుమ తనవ్యవహారమంతయు కుమారునకప్పగించి తాను విశ్రాంతి గైకొనెనని వింటిని నాదురదృష్టముకాకున్న, నీనడుమ నాలేమిలో నాతడు జ్ఞప్తికేవచ్చినయెడల

చింతా—వచ్చిన?

భవా—వచ్చిన నాకీదేవులాటయేల ? నేను నోరుదెరచి యేమడిగిన, నాతఁడీయఁడు. ఎంతస్నేహభావముతో సంభాషించినాఁడు నాక్షేమలాభములన్నియు నడిగినాఁడుతనవార్తలన్నియుఁజెప్పినాఁడు. తుదకింటికిఁగొనిపోయి తనపంక్తినిభోజనము చేయువరకును వదలలేదు. ప్రథమ పరిచయమందే బాకీమాటలెందులకని యిప్పటికాప్రసంగమెత్తలేదు. నీవేమో యాలోచించుచున్నావు ?

చింతా—ఆయనవొకసారి మనయింటికిఁ దీసికొనిరాగలరేమోయని యాలోచించుచున్నాను అదేమి; వెర్రిచూపుచూచితిరి!

భవా—అబ్బే! అదికాదు కారణమేమోయని ?

చింతా—మీరును నేనును బాగుపడుటకు

భవా—ఎట్లో బాగుపడుట?

చింతా—ఎట్లో నేనిపుడు చెప్పఁదలచుకొనలేదు. నానీతివర్తనకుమాత్రమేలాటిభంగమును రానీయను.

భవా—ఆయనపై నమ్మకము నాకాదినుండియును లేదు కాని, యాతడిటకువచ్చుటే కష్టసాధ్యము.

చింతా—ఎందుచేత.

భవా—పండితశ్రేష్ఠుఁడు.

చింతా—వేదవ్యాసుఁడతనికన్న పండితుఁడు.

భవా—నిష్ఠాగరిష్ఠుఁడు.

చింతా—విశ్వామిత్రుఁడింతకన్న నిష్ఠగలవాఁడే

భవా—నీతికోవిదుఁడు

చింతా—విప్రనారాయణుని మరచియుంటివి.

భవా—అన్యకాంతావిముఖుఁడు.

చింతా—ఋష్యశృంగుఁడేమయ్యెను ? వెర్రివాఁడా ! ఎందులకీపలుమాటలు !!!

ఉ. కాంతలు తారసిల్లుదనుకన్ నతియింతురు పూరుషాళి, తా
మెంతటి ధీరభావములనేని యొకింత, నతీవ్రగంధుల
ప్రాంతలవాగ్నికీలలు, కరంబు మనంబును సంస్పృశించినన్
స్వాంతము వెన్నపోలిక నిజంబు ద్రవాకృతిదాల్చి పారదే !!

భవా—సరేగాని యాతనిభార్య యసమానలావణ్యరాశి.

చింతా—ఇదేనీవెర్రి ! వేశ్యలయిండ్లు దూరువారందరును తమసతులు కురూపులగుటచే దూరుచుండిరను కొనుచుంటివా ! ఎవరోయేల ? నీమాట ముందుచెప్పుము.

ఆ. దేవకన్యవంటి దేవేరివిడచి, నీ
వెటులమద్గృహమున కేగుదెంచు
యున్నవాడవటులె యూర్వశిపై పురుషులు
భోగలాలసులయి పోలుచుందురి.

[తెరలో]

అమ్మా! పొద్దస్తమానము వాకిటిరహస్యములయిపోయినవే!

చింతా—(తనలో) సాహేబు వచ్చినాడు. కాబోలును. ఇంకనీతనివదలుచ్చుకొనవలెను. (ప్రకా) అదిగో! మాయమ్మ మహామారి వలెవచ్చుచున్నది రవంత నేనాగి శాంతింపజేసి వచ్చెదను.

భవా—నీ విందున్ననేమి ?

చింతా—నేనిం దున్న నదియు నిందు వచ్చును. మీరు దాని కంట బడితిరా చిరచిరలాడి యేమైన ననకపోదు: అన్నచో నా కాగ్రహము వచ్చును. నేనేమో మిమ్ము వెనుక వేసికొని వచ్చుచున్నానని యేడ్చిపోవును. కొంచెము శాంతింపజేసి వచ్చెదను. ఈ రేకోటలోననే యుండుడు. పిదప సంగతి మాటాడుదము.

భవా—[తనలో] పాప మీచింతామణికి నాపై నెంతయభిమానమో!

[శ్రీహరి ప్రవేశించును.]

చింతా—(అపవారించి) సాహేబు వచ్చినాడా ?

శ్రీహ—(అప) వచ్చినట్లు.

చింతా—(అప) ఏమాయపేలములో వేయించి నేనావీనిగు నావలకు బంపువరకు నీ వీతనిని జూచుచుండుము.

శ్రీహ—(అప) సరే. వెళ్ళు. (ప్రకా) అమ్మా! నేను వచ్చువరకు వెళ్ళుచున్నావు ? ఆయనయెక్కడ ?

చింతా—నాకు దాహమైనందున వెళ్లుచున్నాను. ఆయన తిన్నెపై నున్నారు.

భవా—ఓయి భగవంతుడా! ఈముండ రాక్షసివలె నిటకే వచ్చుచున్నది. ఓబ్రహ్మముండకొడుకా! నీకింత బుద్ధి లోపించిన దేమి ?

సీ. దివ్యస్థలంబగు తిరుపతిగిరిపైన
కోతిగుంపులు నెలకొల్పినావు
మృదుతల్పములయందు మితిలేనినల్లుల
జేరిచి చెడుసృష్టి జేసినావు
పూజ్యంబులౌ జపాపుష్పంబులకు తోడు
వాడికంటకము లేర్పరచినావు
ప్రభుసత్తములయిండ్ల ద్వారదేశంబుల
వేత్రహస్తులనుం గల్పించినావు
సంతత సుఖప్రదంబులౌ సానియిండ్ల
విటుల రొక్కముల కటకట పిండినేయు
వేశ్య మాత లనెడు మహాపిశాచముల
నేటి కుంచితి నీబుద్ధి యేటగలిసె.

(నిష్క్రమింతురు)

తృతీయాంకము సంపూర్ణము.

చింతామణి.

చతుర్థాంకము.

(వీధిలో భవానీశంకరుఁడు ప్రవేశించును.)

భవా—(స్వగ) చింతామణి సుఖప్రీతికై—అప్పుడట్లాడక తప్ప దయ్యెను గాని, నిజముగా తద్విషయముం దలచుకొనిన, నాగుండె నీరగుచునే యున్నది.

గీ. మహిత ధనవంతుఁడును సుకుమారుఁ డతను
సుందరుఁడును సద్గుణవందితుఁడు
అట్టి బిల్వమంగళుని చేపట్టు పిదప
నీవెలవెలంది నను గణియించునొక్కొ !

వినను చింతామణి మాటదప్పి—తుచ్ఛధనమునకై లోబడి నన్నన్యాయము చేయునా యని కొంచె మూరటగల్గుచున్నది. ఏది యెట్లున్నను చింతామణి చేసిన యాలోచన యెంతయు మెచ్చదగియున్నది. కాగలపనియందు కొంచెము జాగ్రత్త వహించుటకన్న నిప్పుడు చేయదగిన దేమున్నది. ఈదిన మనుకొన్న పని కొంచెమును, అనుకూలము గావలయును బిల్వమంగళుఁడు నాకై కాచియుండును. వేగముగా నరుగ వలయును. (నిష్క్ర.)

రెండవ రంగము.

బిల్వమంగళుని కచేరి సావిడి.

(కాగితములు సర్దుచు బిల్వమంగళుఁడు ఒంటరిగ)

బిల్వ—నాకచేరి పని కొంత మిగిలియుండగనే దినదినమును వచ్చు వాఁడుకగల భవానీశంకరుఁడు నేఁటింత జాగుచేయుట కేదో కారణ ముండకతప్పదు.

ఉ. మిత్రుఁడు దారుపంకరుహమిత్రునిలీల ప్రమోదహేతువై
ధాత్రి హితంబు కూర్చుచు సతం డొక యించుక జాగుజేసెనే
నాత్రముగల్గు సద్దిశల నారసి దారులుజూడ జిత్తమా
చిత్రము స్నేహభావమును జింతనసేయ సుధామయంబగుఁగా.

(ఎదుటజూచి) అదిగో ! అతఁడును మాటలోనే వచ్చుచున్నాఁడు.

[భవానీశంకరుఁడు ప్రవేశించును.]

బిల్వ—(ఎదురేగి) మిత్రమా ! నేఁడింత జాగైనదేమి? నేను గడియ క్రిందటనే కచేరిపనులను చక్కబెట్టుకొని యిచ్చట నీకొఱ కెదురు చూచుచున్నాను.

భవా—ఓయి భగవంతుఁడా ! ఈదినము నాకైన పరాభవము ఎట్టి విరోధులకైన గలుగగూడదు.

బిల్వ—ఏ మాపరాభవము! నేను వినగూడనిదా?

భవా—వినుటే గాదు. విన్న పిదప సహాయముకూడ చేయవలెను.

బిల్వ—చేతనైన సహాయమైనచో, నిన్ను చిన్నబుచ్చుదునా? అది యెట్టి పరాభవము.

భవా—చెప్పెదరా దేశవ్యాప్తమగు అతఁడానిచే పరాభవము.

బిల్వ—శ్రీకృష్ణుని సత్యభామవలె—చిగురుబోడి యెవ్వరైన, చిన్న ప్రహారము నన్నుగ్రహింపలేదుగదా!

భవా—అదిగో! నన్నప్పుడె నీవు నవ్వులుపట్టింప నారంభించినావు.

బిల్వ—నానవ్వుల కేమిగాని, నారీమణి మూలమున నీవెట్లు నవ్వుల పాలయితివో యెఱిగింపుము.

భవా—ఈదినము కనిగడియలలో నిద్దురలేచితినో—యేదైన కని గొట్టు మొగమునే చూచితినోగాని, యెన్నడు నెఱుగని వాడను. ఈదినము నామిత్రు డొకనితో గలసియీయూరనున్న చింతామణియను వేశ్య యింటికి స్నేహితుని ప్రోద్బలముచే చక్కబోయితిని. అచ్చటమాటపై మాటవచ్చి నామిత్రుడు నన్నేమో పెద్దజేసి మాటాడదలచి, యీతడెవ్వరని యావేశ్య యడుగుటయే తడవుగా—నీతడు పంచకావ్యములు పూర్తిజేసిన పండితోత్తముడనియు పాణిని నిప్పుడు పఠించుచున్నాడనియు—ఈయూర పెద్ద పండితుడగు బిల్వమంగళుని శిష్యుడనియు నేమేమోచెప్పినాడు. అదియంతయు నావేశ్య విని, నాపాండిత్యము నీ పాండిత్యమునుగూడ పరీక్ష చేయ సంకల్పించి యొకచిన్న పొడుపుకథను నాపై విసరినది దాని కర్థము చెప్పలేక నేను తన్నుకొనుచుండగా నది పైన పకపక నవ్వినది.

బిల్వ—ఏదా పొడుపుకథ నీకుజ్ఞాపకమున్నదా?

భవా—జ్ఞాపకపు కర్మమేమి? చక్కగా వ్రాసికొని వచ్చితిని.

(చదువును.)

శ్లో॥ అంధకార సమంవస్తు
వస్తునామాక్ష రత్రయం

చకారాది టకారాంతం
కోవస్తుః పండితోత్తమ.

బిల్వ—(నవ్వి) మిత్రమా; ఆపాటిప్రశ్న కర్థమేతోపలేదా;

భవా—నీకుతోచినదా యేమి?

బిల్వ—ఏమున్నది? చీకటి

భవా—(ఆశ్చర్యముతో) ఎట్లూ? చీకటియా నాకింతవరకు స్ఫురింపనే లేదుసుమా; ఏదీ దానియర్థము విప్పిచెప్పుము.

బిల్వ—"అంధకార సమంవస్తు," అదిచీకటివస్తువని మొదటిచరణమందే సూచన కనబడుచున్నదిగదా; తరువాత వస్తునామము మూడక్షరములలో నిమిడియున్నది అందలి మొదటియక్షరము చకారము తుదఅక్షరము టకారము. చీకటికాకింకే వస్తువుండును?

భవా—మొత్తముమీద చింతామణి నీపాండిత్యము నూరక వర్ణింపలేదు.

బిల్వ—అట్లయిన నాగణికచింతాలోన నాపేరెక్కినదన్నమాటయేనా?

భవా—ఇప్పుడెక్కుటయేమి? చిరకాలమైనదట. ఆగణిక నీపాండితిని కావలసినంత మెచ్చుకున్నది.

బిల్వ—అట్లయిన నీవెనాశిష్యుడవని నీమిత్రుడు వర్ణించుటచేత నీపరాభవము నాకు నయితము చుట్టుకొన్నదన్న మాటయే కదా;

భవా—నాపరాభవమునకు నాకువిచారమే లేదు. నీపేరుకళంకమయ్యెననియే నిజముగా విచారపడుచున్నాను. అందులకే యీ శ్లోకార్థమరగంటలో నామిత్రునడిగివచ్చి చెప్పెదనని వ్రాసికొని వచ్చితిని. నీకు సందేహమక్కఱలేదు నిమిషములో నరిగి నీయపకీర్తియు నాయపకీర్తిగూడ తొలగించి వచ్చె

దను. గాని మనమిప్పుడింకొక చిత్రముజేసినచో ఛీ; కొట్టి నట్లుండునేమో ;

బిల్వ—ఏమిచిత్రము జేయుదము ?

భవా—అదిపాడిచిన కథనంటిదే నీవునొకటిచెప్పితివా వ్రాసికొని పోయి దానిప్రశ్నకు జవాబిచ్చి మనప్రశ్నకు జవాబడిగె దను. పైసంగతి యెట్లగునో చూతము.

బిల్వ—సరే; చెప్పెదను వ్రాసికొనుము. [చెప్పుచుండును]

భవా—(వ్రాయుచుండును)

బిల్వ—శ్లో. ఉట్టిమట్టు సమంవస్తు
వస్తునామాక్షరత్రయం
చకారాది లకారాంతం
కోవస్తుః పండితోత్తమ.

భవా—[వ్రాసి] సెబాస్; కుక్కకాటునకు చెప్పుదెబ్బవలెనాప్రశ్నకు సరియైన ప్రశ్నకుదిరినది నీవిచ్చటనే యుండుము. పదినిమిషములలో నేను పరుగెత్తివచ్చెదను. (నిష్క్రమించును.)

బిల్వ—పాపము; ఆడువానిచే పరాభవమయ్యేనని యూరాట పడుచున్నాఁడు; కాని యీవేశ్యకు నాపేరెట్లుతెలిసెను చెపుమా; (ఆలోచించి) సందేహమేమి ?

గీ. రచ్చపట్టును సంత సారాయికొట్టు
కులటయిల్లును తగుపూటకూళ్ళకొంప
చిల్లరదుకాణమును నూరిచెఱువుగట్టు
పత్రికలులేనికొఱఁతను బాపుచోట్లు.

[ఆకాశమువంకఁజూచి] ఆహా! ప్రకృతియెంతవిలాసమయమైనది?

చ. ధవుఁడగు చంద్రదర్శనము భానునిరీక్షణఁ జేయుచుం జనుఁగా
ప్రవిమలమైన యాత్మముఖపద్మము దిద్దుకొనంగఁ గోరియా
రవియను దర్పణంబుగొని రాజితమానుడు వంక్తి భూషలన్
దివిరి యలంకరించికొను దివ్యనిశాసతి శోభనం దెసన్.

[ఎదుటఁజూచి] అదిగో! మిత్రుడగుభవానీశంకరుడుమిగుల వేగముగవచ్చినాడు.;

[భవానీశంకరుఁడు ప్రవేశించును.]

భవా—మిత్రమా! మనమిచ్చిన సమస్యకు జవాబు చక్కలమునిషణములోచెప్పి, సపాండిత్యమునకు నిర్విణ్ణురాలయి, లక్షాధికారులు తనయింటిచుట్టును దిరిగినను లక్ష్యపెట్టని చింతామణి—కూర్చుండుట కయినను నాకవకాశమీయనికుక్కవలె నిన్ను దర్శింప నాకూడ వచ్చినది.

బిల్వ—(అదిరిపడి) ఏమంటివి? చింతామణి మనయింటికిప్పుడు వచ్చినదా ?

భవా—దానికి బహుకాలమునుండియుఁ బాయనిసందేహములు గలవఁట; వానిం దీర్చుకొందునని పలుకుచు వచ్చినదినేనేమందును ;

బిల్వ—అయ్యయ్యో! ఎంతపనిచేసితివి; మిత్రమా ; ఎన్నడు నాను వాయితలేనిపని; వేశ్యను వెంటబెట్టుకొనివచ్చితివేమి; ఈలోక మిదిగోపులియనిన నదిగోతోఁకయను స్వభావము గలదని నీవెరుఁగవా ; ఏమి యింత తెలివితక్కువగాఁ బ్రవర్తించితివి ! లోకులుచూచిన లోకువగదా;

భవా—నేనేమిచేయుదును ? నీయందును నీపాండిత్యమునందును దానికిఁగుదిరిన గౌరవమే యీశివమునకు గారణమైనది. అట్టి దానినాప నాతరమా?

బిల్వ—సరే! ఐనదాని కనుకొన్న ఫలమేమి? వాగువను బయట నిలువబెట్టుట మరింత యవమానహేతువు. లోపలకు గమ్మనుము.

భవా—[నిష్క్రమించి తిరిగి చింతామణితో ప్రవేశము.]

బిల్వ—(చింతామణినిఁ జూచి) ఓహో ! ఏమి సౌందర్యము ! ఎంత విలాసము !

మ. రతియో యీసతి భారతీ రమణియో రాజ స్వయంగ్రాహయో
క్షితిపై జంచలరీతులందిరుగు లక్ష్మీదేవియో తారయో
సతమున్ లోక విమోహనాత్మయగు సమ్మోహినీదేవియో
పతిలేనట్టి స్వరూపమీ కనుల సాఫల్యంబు గావించెగా.

చింతా—(బిల్వమంగళుని చూచి స్వగతమున) ఆహా ! నాడుచూచి చూడని రీతి నోరగంట జూచిన జగన్మోహనాంగకములను నిర్భయముగా వీక్షించు భాగ్య మీకన్నుల కెంతకాలమునకుఁ గలిగెను!

చ. తనివి ననంగఁ గాంచి, కడుధన్యత నందెను రెండుకన్నులున్
మన మలరంగ నీఘనుని మంజులభాషలగర్ణయుగ్మమున్
ఘనతవహించె నీయతనుకాంతుని గౌగిటజేర్ప బాహువే
ఘన శుభకాలమందు, కడు గణ్యతగాంచునొకో ధరాస్థలిన్.

[ప్రకాశముగా) మహాభాగా! నమస్కారములు. ఆజ్ఞనందకయరుదెంచిన నాసాహసమును మన్నింపవలెను.

బిల్వ—సరి సరి. ఎంతమాట! ఇందులకు మన్నన కావలయునా? అది

గాక నీవు పండితురాలవుగదా ! కూర్చుండుము.

చింతా—మన్నింపవలెను. నేను కూర్చుండుట కుద్దేశించుకొని రాలేదు. నాకు గల సంశయములఁ దీర్చుకొనఁదలఁచి వచ్చితిని సెలవిచ్చిన విని ధన్యురాల నయ్యెదను.

బిల్వ—ఏవి యాసంశయములు ?

చింతా—ప్రపంచమున మిగుల చిత్రమైనదేది ?

బిల్వ—పరమేశ్వరసంకల్పము.

చింతా—మిగుల సౌందర్యసంభరితమయినదేది ?

బిల్వ—ఈశ్వరసృష్టి.

చింతా—మిగుల భయానకమయినదేది ?

బిల్వ—ఇహసంసారము.

చింతా—మనలను సర్వము విసర్జించినను విడువనిదేది ?

బిల్వ—ఆశాబంధము.

చింతా—దేనిచేతను చావనిదేది ?

బిల్వ—అహంకృతి.

చింతా—మనుష్యునెట్టి సమయమందైన సుఖింపజేయునదేది ?

బిల్వ—తృప్తి.

చింతా—మిగులబలవంతమయినదేది ?

బిల్వ—అవసరము.

చింతా—అత్యంత సులభసాధ్యమయినదేది ?

బిల్వ—ఒకరి కుపాయములు చెప్పుట.

చింతా—అత్యంత కష్టసాధ్యమయినదేది ?

బిల్వ—ఆత్మదోషముల నెఱుంగుట.

చింతా—సర్వపాపపరిహారమగునదేది ?

బిల్వ—ఒనర్చినదోషములందు పశ్చాత్తాపము.

చింతా—(ఆనందముతో) మహాభాగా ! ఎంతకాలమును డిమో..
నా కీసంశయములు వీడలేదు నేటికి తమ దయచే ధన్యు
రాలనైతిని. కోటలంతదేవరకు కొండంత పేరింతి నెవ్వ రీయ
గలరు. కావున నా యాత్మార్పణమును స్వీకరించి యనుగ్ర
హింపుడు. (మెడలో తారహారము వేయును)

బిల్వ—ఆనందమయినది. కాని నేనును నిన్నొకప్రశ్న నడిగెదను.
దానికి నీవుగూడ నుత్తరమిచ్చి మాబహుమానమును
గూడ .....మిత్రమా ! ఆవల బండిచప్పుడేమోచూడుము.

భవా—(నిష్క్రమించి ప్రవేశించి) అమ్మమ్మో ! మానాయనగారి
బండియే యది !

బిల్వ—అట్లయిన నీవు చింతామణిని పెరటిదారిని తీసికొనిపొమ్ము.
నేనిప్పుడే వచ్చెదను. మరియొకనారి చింతామణితో మాట
లాడుదను. (నిష్క్రమించును)

చింతా—భవా—నౌకరి నౌకరు చూచి నవ్వుకొందురు.

చతుర్థాంకము సంపూర్ణము.

చింతామణి.

పంచమాంకము

రంగము 1—వీధి.

(భవానీశంకరుడు ఒంటరిగ ప్ర॥)

భవా—(తనలో) తండ్రిగారువచ్చెనను భయముచే తటాలున బిల్వ
మంగళుడు, చింతామణి తనమెడలోవైచిన హారముతో
నరిగినాడంట! తండ్రిగారది యెక్కడిదని తన్ను ప్రశ్నింపగా
తాకట్టుంతు వచ్చెనని బొంకినాడంట. జారత్వమున కన్నృతము
చెల్లెలేకదా ఈదినము మనమానయితము చింతామణి నిం
చుక పరీక్షించు నెపమున హారవు ఖరీదామెకు ముట్టజెప్పుద
మని బిల్వమంగళుడు పల్కినాడు. అతడు నాకై వేచియుం
డకుండ నరిగెదగాక.

[నిష్క్రమించును]

రంగము 2 చింతామణిసౌధము.

చింతా—చిత్రా! యిటురా!

చిత్ర—(వచ్చి ఇకిలించుచు) ఏంటక్కయ్యా! నువ్వియ్యాలింత బాగా
సింగారించుకున్నావు !

చింతా—ఏమి ! నాశృంగారమంత బాగున్నదటే!

చిత్ర—ఎంతబాగుందనుకున్నావక్కయ్యా! చుక్కల్లో సూర్యుడిలాగు నావక్కయ్యా!

చింతా—నీపోలికబొగ్గులుగాను! చుక్కలలోసూర్యుడేమిటి సరే కాని; గులాబీపూవులదండలమీద పన్నీరుచల్లి సిద్ధముగా నుంచు.

చిత్ర—ఎవరన్నా కొత్తబావగారొచ్చారేంటక్కయ్యా;

చింతా—చప్; ఊరుకో; బయట నాకూనరాగందీనేది సాయిబేమో చూడు చూచి, సాయిబేఅయితే, మాఅక్కయ్యకీవేళ, తలనొప్పిగా వున్నదనిచెప్పు.

చిత్ర—సాయిబుబావ నీయాల అత్తరువుల్లకుక్కుంటాను (ఎగురుచు నిష్క్రమించును)

చింతా—అయ్యయ్యో; దీనియానందమున కేడ్వవలయునా; నవ్వవలయునా?

గీ. సానికిని కొంపపై వచ్చు నరసులకును
మానకొనరించు నీమితిలేని సేవ
కటికనేలపై శయనంబు కానిదాని
కైనదానికిటిట్లు ననాదరణము.

పాపమిట్టిజీవితముగల దీనికిగల్గకున్న; తృప్తియనునది మరియెవ్వరికిగల్గ గలదు.

చిత్ర—ఏడ్చుచు ప్రవేశించును.)

చింతా—ఏమే యేడ్చుచున్నావు; కొంటిసాయెబేమైన కొట్టినాడా యేమి?

చిత్ర—అక్కయ్యా; మరేమో—మరేమో మాయక్కకు తలనొప్పి గావుందంటేనూ సిరసిరలాడతాయెలతావుంటే సాయిబు బావయ్యగారూ అత్తరుపుల్లియ్యమంటేనూ- ఆదేంటమ్మా

అపాట్న—గజగజయెనక్కినడిసొచ్చి గూబమీద. కొట్టెల్లాడు. అడిజిమ్మదియ్య! (ఏడ్చుచున్నది.)

చింతా—దౌర్భాగ్యుడేమయిన త్రాగియున్నడాయేమే!

చిత్ర—యేమో—అడిజిమ్మడ! (ఏడ్చుచు)

చింతా—పోనీలే! ఏడ్వకు. అమ్మవచ్చినతరువాత చెప్పదములే. చూడు. ఎవరోవచ్చినట్లున్నారు

చిత్ర—(నిష్క్రమించును.)

చింతా—వారే కావలయును. వచ్చినట్లున్నది

చిత్ర—అక్కయ్యయక్కయ్యావ్!

చింతా—ఏమూతొందర!

చిత్ర—అమ్మోవ్! భవానీశంకరం బావయ్యగార్ని ఆయినేంటొచ్చిన యింకో బంగారుమురుగుల బావయ్యగార్నికిందొసారాలోకులిసీవేసి కూకోపెట్టి తాంబాలాలు నేతికిచ్చి నేతికర్రి సితుకు సితుకునబాదుచుకుంటా మెట్లెక్కి వయికొత్తూంటే ఆమాట నీకు సెవుదామని అంతకంటే ముందొచ్చేశాను.

చింతా—సరే; తెలిసినది. (తనలో) ఇకనేను సిద్ధపడవలెను.

[శ్రీహరి ప్రవేశించును]

శ్రీహరి—చిత్రా; అందరును కుమిగూడి యందలముమీదనేకచేరీలు సాగింపకున్న కొత్తవారువచ్చిన కొంచెము వినరుచుండ గూడదు? క్రిందికివెళ్ళు

చిత్ర—[నిష్క్రమించును] అమ్మ; వారువచ్చివారు. నీముస్తాబు తెమిలినదా లేదా;

చింతా—ఐనది. ఇదిగో చేతులుకడుగుకొన్నాను. పైకిదీసికొనిరా

[శ్రీహరినిష్క్రమించును.]

చింతా—[చేతులుకడుగుకొని] వేశ్యలపాలిటివేల్పగు శ్రీకృష్ణుని కృప యెట్లుండునో కదా ;

(ప్రవే॥ శ్రీహరి—భవానీశంకరుడు—బిల్వమంగళుడు)

శ్రీహ—బాబూ; విన్నారా ? గొప్పవారు వచ్చినయిల్లుకోటిసేయు అన్నట్లు—మీరు కాలుపెట్టుటేమాకు మితిలేని సంపద · చక్కనియాకారము పెంపెక్కిన కులగౌరవమ్ము ప్రియభాషణమ్ము లెక్కకుమీరిన ద్రవ్యము లొక్కగదా బిల్వమంగళునకేవన్నైనక అని యీబాలగోపాలమీ యూరిలో చెప్పుకొనగా వినికాని, యీచక్కనిబాబుగారి దర్శనము మావంటివారికి జన్మములో దొరకునాయనియనుకొనుచానను.

బిల్వ—(అప॥) మిత్రమా ; ఈ ముసలిదాని కింముక కవిత్వమేమైన దెలియునా యేమి ? వచ్చినిమిషముకాలేదు. వంద పద్యములు చదివినది. వేరుబెట్టి పద్యములల్లుచున్నదే ; చిత్రము ;

శ్రీహ—బాబుగారికి నాసోది చికాకుబుట్టించినట్లున్నది, బాబు నా పాండిత్య మిప్పు డేమున్నది ; కంఠ మెత్తి గానము పాడితినా, ,,పాడగా యప్సరోభామినీ నికరంబు, వంచనంబున దల లవంచవలయు,, అన్నట్లుండునది. ,,పాండితీ వర్షంబు వర్షింపజూచెనా, మూడి శేషుని మెప్పులందవలయు,, అన్నట్లుండునది,, కాళ్ళగజ్జెలు ఘల్లుమ చాడినా, వరకిన్నెరలు తల లవంచవలయు,, అన్నట్లుండునది. ,,పూర్వపుసత్త్వమ్ము లుడిగె భోగినియందున్,, అన్నట్లు—బ్రదుకలేక యిప్పుడు పదువురిలో—నేనొక మనిషినని నిలుచుచున్నాను... .. అమ్మా ; రానంతవరకును, రాత్రిప్పుడా కలువరించి—

తీరా వచ్చునప్పటికి మూని గదిలో దాగితివేమే ;—శల ముందరికి—అభిమానము వెనుకకు అనునట్లు—చేయుచుంటివేమి ? బాబూ ; మాచింతామణికి తగని సిగ్గు—మాటి మాటి కనుగొనకూడదు గాని మాజాతిలో బుట్టదగిన పిల్లగాదు.

చింతా—(చిరునవ్వుతో ప్రవేశించి) నమస్కారములు ; మాయమ్మ సోది వినుచు బయటనే నిలచితిరేమి ; లోపలికి రాక ?—

బిల్వ—[స్వగతమున] భళీ; ఎంత సుందరవిగ్రహము ;

శా. ఆకర్ణాంత విశాలనేత్రములు రమ్యంబైన కెమ్మోవి, యీ రాకాచంద్రుని గేరు నెమ్మొగ మపారంబైన పాండిత్యముల్ ఏకాంతామణియైన సాటియగునే యీచంద్రబింబాస్యకున్ లోకాతీత ముదావహంబగుగదా లోలాక్షి నీక్షింపగన్.

[భవానీశంకరుడు, బిల్వమంగళుడును లోపలకూర్చుందురు]

శ్రీహ—బాబూ; ,,నాకికసెలవు ,,పడతిభాగ్యంబు దేవరవారిచిత్తము,, అన్నట్లు, తమచిత్తము. దానియదృష్టము ! !

[నిష్క్రమించును.]

చింతా—చిత్రా ! సరిగావినరుము .. అయ్యగారికి దాసురాలిపైనను గ్రహమువచ్చినది ?

బిల్వ—[నవ్వుచు] ఆనాడునిన్ను పరీక్షింపదలచునంతలో నాటంకము వచ్చినదిగదా! ఆతీరువాయి యిచ్చట దీర్చుకొనదలంచితిమి?

చింతా—ఔలాగా; అట్లయిన నాపనియే యందుకానిమ్ము ;

దేవా—ఈసారి వ్యవహార మిదివరకువలెసాగదు. (ఒక పెట్టెనుచూపి)

ఇటువచ్చి యీపెట్టెపై నేమున్నదో చూడు.

చింతా—[చూచి] ఒకపాదము సంపెంగపుష్పము, శంకరుడు రాహుగ్రహము చిత్రింపబడినవి.

భవా—చిత్రింపబడినవి, లోపలనున్న వస్తువునకు లక్షణములుగానున్నవి. పైవస్తువులనుబట్టి లోపలనున్న వస్తువును గ్రహింపవలెను.

చింతా—[బిల్వమంగళునిచూచి] అబ్బా; ఎంతపన్నుగడ పన్నితిరి. ఇది యంతయు నన్ను జయించుటకే కాబోలును కానిండు. ఎరిగినంతలో వెనుదీయుదునా? [ఆలోచించుచు] ఒకటి—సర్పము—సర్పము మారుతము నాహారము చేసికొనును. మారుతము సుగంధమునకై వచ్చును. సుగంధమునకు పుష్పమాధారము. కనుక పెట్టెలోనిది పుష్పమే కావలెను. రెండవది సంపెంగపుష్పము సంపెంగపూవు తుమ్మెదను పారదోలును. తుమ్మెద తేనెను ద్రావును తేనె పూవునందుండును. కావున నిందలివస్తువు పుష్పమే తరువాత శంకరుడు. శంకరుడు మన్మథవిరోధి. మన్మథుని ప్రియపుష్పములందు అరవిందమును, అశోకమును, చూతమును, మల్లికయు, నీలోత్పలమును గలవు కావున వీనిలోనేదో యొకటి దీనిలోనిది కావలెను. నాలుగు రాహువు, రాహువు సూర్యవిరోధి. సూర్యునకు ప్రియమగుపుష్పము? అమ్మయ్యా; గెలిచితిని. పెట్టెలోనిది కమలము.

ఇద్దరు—భళీ; చింతామణీ ; భళీ; [చప్పట్లుగొట్టుదురు]

భవా—ఇదిగో పెట్టె; లోపలివస్తువుతో గూడ బహుమానము.

చింతా—[పెట్టెదీసి] పట్టికమలమును గొంటిని. విచిత్రకమలమ్ము

బిల్వ—ఇకమీద నీపై కోరిక కోరవలసియున్నది.

చింతా—కోరెదనుగాని తీరునో తీరదో గదా?

బిల్వ—తీరుట దైవాధీనము. తెలియుటకేమి?

చింతా—చిరకాలము నుండియును నాకు కొక్కోకము ముఖస్థముగా నభ్యసింపవలెనని యుండెను. అదిమీవలన తీర్చుకొనదలచితిని.

బిల్వ—[వెనుకకువాలి] అబ్బా; చంపితివిగదా;

చింతా—సావకాశముగ ఆలోచించియే వచింపవచ్చును.

బిల్వ—నాకీకొంపలో చెమ్మటపట్టుచున్నది. ఆవలకుబోవుదమా;

చింతా—చిత్తా; ఈపూలదండలు వొదలయినవి తోటలోనుంచుము.

భవా—[స్వగ] పాచికపారినది గాని ఈసంగతి నాగుండె గుబేలుమనుచున్నది. ముందేమగునో;

(నిష్క్రమించుచును.)

చింతామణి.

షష్ఠాంకము

బిల్వమంగళుని మందిరము.

రాధ—(విచారముతో) కటకటా; బంగారమువంటి సంసారమెంతలో పాడయినది; పాణేశ్వరుని ప్రవృత్తి చూచుచు నేనొక బ్రహ్మరాక్షసినై తోచుచున్నాను గదా;

సీ. వలపుగత్తియఁ బాసి వచ్చునే భాగ్యంబు
నిమిషంబు వచ్చినా నిల్చుటరుదు
కన్నెత్తినావంకఁ గాంచుటే కష్టంబు
కాంచిన నగ్ని వర్షించుచుండు
ప్రేమతో నామాట వినుటయే కఠినంబు
ఆలకించిన విననట్లులుండు
మనసార నొకసారి మాటాడుటే ఘనం
బాడిన పరుషంబులాడఁజూచు
కటకటా; సర్వసద్గుణాకరుని పతిగ
నొసగిన విధాత కింతటి నూర్ప్వలేమి

గలిగె నన్నిట్లు తీరని కష్టములకు
బాలుపడఁజేయ మత్కృతపాపమేమొ
నీ సదనంబు జేరగ నెపురునో యితినేని
తగని కోపంబున దప్పనొంచు
కాచిన స్నానోదకంబు తోడితినేని
చన్నీటిలోననే స్నానమాడు
భుజియించు సమయానఁ బొల్పుగా విసరిన
నిందు నిల్వగ్గ కార్యమేమి యనును
మామగారిని గాంచి మరలుడనుచు బల్క
తీరికలేదని తిట్టిపోయు
చుట్టి తమలపాకు చుట్టలనందీయ
కసరుకొనుచున్నా మొగాన గొట్టు
నిట్లు భర్త చేత హీనంబుగాఁ జూడ
బడెడు కాంత బ్రదుకు బ్రదుకె తలప

ఇప్పటికిపొద్దు నడునెత్తికి వచ్చినది ఇంతవరకు జాడలేదు జవాబులేదు. వేళపట్టున తిండికిరాడ కరవై పోయినది. గ్రీష్మ తాపమునిటుహోరున కొట్టుచున్నది. వారువచ్చి భుజింపనిది, నీరమైన దాకుటకు నాకధికారములేదుగదా! అభాగ్యురాలనగుటచేత నత్తగారు లేనేలేరు. అన్నమామ గారైనను బ్రతికినంతకాలమారోగ్యదశయందుండక వృద్ధ ప్రేమచేతనేపూర్ణముగా మంచముపట్టిరి. వారివ్యాధిమరలి మనుష్యులలో బడిననే గాని మరొకవిధముగా జరిగినచో నాపాట్లేమికావలెను ? (వీధివంకచూచి) అమ్మయ్య! అదు గో ! భర్తగారు వచ్చుచున్నారు. మామగారన్నట్లునామ నోదార్బల్యమే యీయనయింతగా చెడుటకు కారణము

మో! నేఁడు కొంచెము మనస్థైర్యమవలంబించి మనోవిచార మెరింగించెదను. [ఎదురేగును)

బిల్వ—[తప్పుకొని వడిగా నడచును.]

రాధ—[మందహాసముతో) ఈదినము కొంచెమెక్కువ ప్రొద్దుపోయినది?

బిల్వ—నీకు గనఁబడుచున్న ప్రొద్దు నాకును గనఁబడుచున్నది.

రాధ—వేడినీళ్ళుతోరిపి యుంచినాను

బిల్వ—స్నానమునకీదినము సమయములేదు. చింతామణికిరాత్రినుండియు జ్వరముగానున్నది. వేఁగమే వెళ్ళవలెను.

రాధ—[విచారముతో] అయ్యో ! పాపము.

బిల్వ—[ఆక్షేపించు) అయ్యో ! పాపము !! అదియంతయు విచారమే కాఁబోలును. నీఘోష తగులబట్టియే దానికి నిమిషనిమిషమునకును జ్వరము వచ్చుచున్నది!

రాధ—శ్రీరామచంద్ర ! నేనెప్పుడైననా మెననుమాత్రమైన దూషించితినా !

బిల్వ—ఇంకను దూషింపక పోయితివనికూడ విచారముగానున్నదా! అది క్రొత్తయిల్లుకట్టుకొని గృహప్రవేశమై నిన్నుపిలువగా వెళ్ళితివా !

రాధ—మీయాజ్ఞ నాకు మీరరానిదిగాని, యది పిలచినంతమాత్రమున నేనేమనిపోవుదును !

బిల్వ—ఓహో ! ఏమియహంభావము! దానియాజ్ఞకు నాయాజ్ఞకు భేదమున్నదికాఁబోలును !

రాధ—నాథా ! నాయజ్ఞానమంతవఱకు, నన్నాలోచింపనీయలేదు.

బిల్వ—చాలుచాలు. ప్రగల్భము కట్టిపెట్టు. [పోబోవును

రాధ—[వెంబడించును)

బిల్వ—(వెనుకకుఁదిరిగి) వంటయింట నీకేమిపని ?

(నిష్క్రమించును.)

రాధ—(విచారముతో స్వగత) ఎంతప్రారబ్ధము తటస్థించినది ! ఈవరుసనున్నచో సంసారమిక నెట్లు సానుకూలమగును ?

చ. ఇటువలె సంచరించు హృదయేశుఁడు నాకెటుదక్కు నింక, నీ
పటుతరదుఃఖవారినిధిఁ బాపి తరింపఁగఁజేతు రెవ్వరీ
యలమటయెట్లువాయును దయాంబుధియై కృపఁజూచు నాథుఁడే
కటకట కాలసర్పమయి క్రౌర్యమొనర్చినఁ దాళ శక్యమే.

బిల్వ—(చేయి తుడుచుకొనుచు ప్రవేశించును.)

రాధ—ఇంత తొందరగానైనదా భోజనము ?

బిల్వ—నీకిదియే తొందరగానున్నదా ?

రాధ—తమతో రవంత నేఁడు మాటాడఁదలఁచితిని. కూర్చుండి వినెదరా ?

బిల్వ—నేఁడు స్నానమును సయితము సావకాశము లేదనియే మానితినని యెఱుఁగవా ?

రాధ—ఎఱుఁగుదును. ఎఱిఁగినను, నామనవి మీరు చిత్తగించుదనుక నేను మఱలిపోదలంపలేదు. (అడ్డువచ్చును)

బిల్వ—ఓహో ॥ కాగికాగి కట్టెజఱసి యరిసెలపాకమయినదే ! సరే! నీమనవి యేమో త్వరగాకానీ. వినియేపోయెదను.

రాధ—[నిలువబడి చేతులుజోడించి) ప్రాణపతీ!

ఉ. భారతవర్షభూమి బహుభవంబునుత్తమ సతీమతల్లికా
ధారము ప్రాణనాథుఁడుగదా ! సుమనోజ్ఞమరందబిందుధా
రారుచిపూర్ణ తన్మృదుపరంపరభాషణ జాలమే, సుఖా
నాక ఫలాశ్రయంబగుసుదావహమార్గము గాదె యారయన్.

బిల్వ—ఓహో! తీరికలేదన్నకొలందియు తేనెపాకముల నధికము చేయుచుంటివే! నీయుపన్యాసము నిమిషములో ముగింపకున్న నేనరిగెదను.

రాధ—ఐపోయినది. ఈయొక్కమాట వినిపోండు.

సీ. అతిదూరమందున్న యాకాశపథమును
గొనకొండలును ముద్దుగొనుచుండె
భానుమరీచిప్రభావంతతులు వంగి
ప్రియమారభువినిఁ జుంబించుచుండె
మింటఁగార్మబ్బులు మితిమీరుగరిమ నొం
డొంటిగాఁగిటఁ జేర్చుచుండెనెలమి
ఘనతరావేగ సాగరతరంగంబులు
మనసారఁగౌఁగిళ్ళఁగొనుచునుండె
జడపదార్థంబులకునైన సహజమైన
సురుచి రాలింగనము ప్రేమచుంబనంబు
జ్ఞానముంగలమానవసతుల యెడల
కరవగుటకన్న నన్యాయకర్మగలదె?

బిల్వ—ఈపాటిభాగ్యమునకా నన్నునిలిపి యడ్డువచ్చితివి! సరే అన్యాయమే! అంతయు నన్యాయమే! అందులకై నేనిప్పుడు చేయవలసినపనియేమి? నాచిత్తమన్యాధీనమైనది. నీవెంత కొట్టుకొనినను ప్రయోజనము లేదు.

రాధ—ఎందులకై మీచిత్తమన్యాక్రాంతమైనదో నేను వినవచ్చునా?

బిల్వ—అయ్యో! వినరాకేమి?

రాధ—నేను మీయందవినయప్రవర్తనచేసితినా? కాక అతివి[illegible]ల ప్రవర్తనచేసితినా? చదువనిదాననా? సౌందర్యహీననా?

బిల్వ—అయ్యయ్యో! ఆమాటలెవరన్నారు? దేవకాంతలకన్న దివ్యసుందరివి? అనసూయకన్న నత్యంతపతివ్రతవు ఉర్వశికన్న నోర్పుగత్తెవు! సరేకదా!

రాధ—ఇప్పుడు నాకీస్తోత్రము లెందులకు? కాని నాయందు నాహృదయమే గుర్తింపని పెద్దలోపమేదో యున్నది. కాకున్న నింతలకాలము మీకు నాపై నేలదయతప్పును.

బిల్వ—[నవ్వి] ఆలోపమేమో నేను చెప్పదునా? అదినీవు పెండ్లిపెండ్లావగుట. చింతామణివలె సానివి కాకపోవుట,

రాధ—శ్రీరామరామ! నాథా! దుఃఖభారమునఁ బరితపించుచున్న నన్ను పరిహాసించుటకు తమకిదియాతరుణము. క్రూరమైన మీయనాదరణమున నామనస్సు కుళ్ళిపోవుచున్నది. కులసతికంట బాష్పములు కురియించుట మీకు శ్రేయస్కరము గాదు. నాహృదయము—తదంతర్గతానురాగప్రాబల్యము నాజీవనము—నాయాలోకనములు—నాసౌఖ్యము—నాస్వర్గలోకము—నాపెన్నిధి—నాజీవనచింతారత్నము—నానర్వస్వమును—మీలోనున్నవి ఇప్పటికిదియుపేక్షచేతనే నాప్రాణములు కంఠగతములై యున్నవి ఇఁకనుపేక్షించిన ప్రాణములు నిలుచునవిగావు. వెలువరింపశక్యము కాక, దాఁచిదాచియుంచిన పరితాపభారము నొక్కమారుగ బయల్పఱచితిని. నాగుండెలు భయోద్వేగముననో దుఃఖోద్వేగముననో, కటతటఁ గొట్టుకొనుచున్నవి. మీపతమున నావక్షము నదిమియుంపకున్న నీమృణ్మయకలశ మొక్కమారుగ నెప్పుడో పటాలునబ్రద్దలై తీరును.

బిల్వ—[లేచి] వెర్రిదానా; విశేషముగ సంతాపమునందకుము నేను నీమాటలర్థముచేసికొను స్థితియందు కూడలేను. నాహృ

దయ యానపాత్రేమీ మహామోహజలధియందు దారితప్పి
ఎందో తిరుగుచున్నది. నామానస మింకొకమార్గముం జూప
దగిన దీపస్తంభము నాకు నగుపడలేదు. పరమరహస్యము
ఈనాస్తె నాకిడి నోరిగి. మనుము. నేను నీకిదే
చెప్పగల్గినది.

(నిష్క్రమించును)

రాధ—[విచారముతో] కటకటా!—ఆరవంతయాశా బీజముకూడ
నణగిభక్తినిరాకరణమహాలేపమున మసియైపోయినదా; పర
మేశ్వరా; నాకింకేదారిం జూపితివి? నిరంతరము నిన్ను నమ్మ
కొనిన దాసురాలినగు లోకమున నకణగద్రొక్కుదువా; జగ
ములన్నిటినిపరమధర్మస్వరూపుడవై పరిపాలింపగలసమర్థు
డవని నీభక్తులు నీచరిత్రములను గీతావళులుగాప తింతుర
టగదా; ఇప్పుడేదిధర్మపాలనము;; నాజీవితమే యొకకళంకమని
యానాకీదుర్భరశాపదముం గలిగించితివి కలలోనైనమెలకువనై
నననృతంబు పలికియెఱుంగనే నానాథుని నామస్మరణ
ముచే యకనిద్దురలేచియెఱుంగనే;
నన్ను సృజించి పెంచిన పరంధాముడవగు నీపైభక్తిమాననే
ఇదియానీధర్మపాలనము; నీవేగతియని త్వమేవశరణంనాస్తి
యనిభారములనెల్లనీపైనిడి నీపాదపద్మ మకరందరసమునే
నిరంతరము నాస్వాదించు నాపైననా నీపగదీర్చుకొందువు!
ఛీ; దైవమా; నీకుమంచిచెడ్డలులేవు. ద్రౌపదికి నీవెక్కడ
చీరలిచ్చితివి? కరినినీవాకాపాడితివి; ప్రహ్లాదు నివారించి

తివి. కల్లకల్ల. నీవు సమర్థుడవయినచో సముద్రమున నేల
నిల్లరికముంచువు. దిక్కుమాలినఋషులు మాకొంపలు దీ
యందలచిన నీపేరుమీద కట్టుకథలు నిర్మించిరి. నీనామము
నిర్నామధామము! నీకీర్తి యపకీర్తి! నీభజనము భాజనము.
కృష్ణా! నీదాసురాలిపై కృపరాదా! ఇకనైన దయలేదా
రావా! నను బ్రోవవా! తిట్టితినని యా కోపము! నన్నుద
రిజేర్పకున్న తిట్టెదను. వైరమున మోక్షార్హులయిన పూ
ర్వదానవులచరిత్రలే నిజమయినచో నాకును నీసాన్నిధ్య
ము తప్పదు కృష్ణా! కృష్ణా; (మూర్ఛిల్లును)

చింతామణి.

సప్తమాంకము

పురవీథిలో—

[భవానీశంకరుఁడు విచారముతోఁ బ్రవేశించును.]

అనుబంధము 4

భవా—ఎంత మోస మెంత మోసము;

గీ. జగతి నన్ను సహస్రాక్షునిగ నొనర్చి
బిల్వమంగళుని ధనంబుఁ బీల్చివైచి
కోరి నన్ను వరించు నొక్కంటెఁగాని
యిటులు గావించునని యెన్నఁ డెఱుఁగనైతి.

నాకు వట్టి గొంతెమ్మ కోర్కెలు గలుగుచుట తప్ప—వేశ్యనోట నెన్నడైన నంతటి విపరీతపు సూనృత ముండునా?

గీ. తనకు మేడఁ గట్టించిన ద్రవ్యపరుని
తనకు ధనమునిగతి ప్రతిదినము ధనము
నిచ్చు కోటీశు విడచి నన్నేమి చూచి
యాశ్రయించు? తొలుతఁ దోఁచదయ్యె నాకు

ఆ. అర్థమెల్ల శూన్యమగుటనే కద నన్ను
వదలి యీమహాత్ము ప్రాపుఁగోరె
నట్టి గమనసాత్త్వ మెట్టు మఱల న
న్నాశ్రయించు ధనపు టాశగాంచు?

తనయందె యతివిశ్వాసముతో మెలఁగుచుంటిని! అదియైన నీకులట యాలోచింపకపోయెఁగదా!

చ. ఖలుఁడని పౌరులెల్లను జగంబున దూరిన లక్ష్యపెట్టకే
కులసతి శాపవాక్యములు గొల్లున విన్న సమాదరింపకే
వెలసతి పాదపద్మముల వేగతిగా మనమందు నెంచి
నాకులమును గౌరవం బిటులఁ గోల్పడితాఁడ; నికేమి చెప్పుదున్

గీ. కోరి బిల్వమంగళుఁ గొక్కకళాస్త్ర
మభ్యసింపఁగ సేయు మం చడుగునపుడు
వింతగ నాడె యటంచు నెంచితిని గాని
యిద్దఱును గొంపదీతురం చెఱుఁగనైతి

పాప మడుగో; ఖాసింసాహెబు కాబోలును ఎక్కడనో నాలు గత్తరువుల్లల నమ్ముకొని సంపాదించినది కూడ వీఁడు వీండ్రి మొగముననే పోసినాడు. వీనికెన్ని మాఱులో చింతామణిపై నసుమానము గల్గి కారములు—మిరియములు నూరినాడుగాని—వీఁడు కొంచెము సారా త్రాగు నభ్యాసము గలవాఁడని గ్రహించి యామునలిముండ వీనిని బుట్టలో బెట్టినది. చింతామణి తన్ను దప్ప యింకొకరిని మోహింపలేదని వీని కొకటే గట్టినమ్మకము పట్టుకొన్నది. ఊరంతయు దావాగ్నివలె నలముకొన్న నావార్త వీఁడు నయ్యితము వినియే యుండును.

[ఖాసింసాహేబు ప్రవేశించును.]

భవా — సాహెబుగారా! సలామ్.

ఖాసిం — సలామండీ! పంతుల్గారూ; ఎక్కడ్కి యెల్తావున్నారూ; సింతామణీ యింటికాడ్కా యేంటీ?

భవా — (తనలో) వీడు సంగతి నంతను విని నన్ను పరిహాసించుచున్నాడు. [ప్రకాశముగా] మీరును అక్కడికేనా యేమిటి?

ఖాసిం — అరేయార్; మేం — సింతామణీ యింట్కి యెల్లతాన్కి హాజ్బేట్రం రోంవుందీవోయ్;

క సింతామన్కి మాకీ
మెంతో దోస్తి మిలా, యరేయార్ నీకి
సింతామన్కి ఝుద్దా
అ శట్లో ఝూటామాట్ల అయ్యిందటగా.

భవా — అయింది గాని, ఇది నాతోకే పోలేదులే; అందరికీ అలాటి ప్రాయశ్చిత్తమే అయిందిలే;

ఖాసిం — ఛూ; ఛూ; ఏక్కడోన్ని తోకవూడిన నక్కలాగ వాగ్తావ్ పంతుల్; నువ్వూ; మాకీ సింతామణి అలాగంటిదని మర్గయా అవినా సెయ్యద్ హని నమ్మా;

భవా — ఎవరు మర్గయా ఐతేమాట;

ఖాసిం — ఎవ్రీ మర్గయా హవినా సెయద్సూను.

భవా — సరే కాని సాహెబుగారూ; సాయంత్రమైనా కాలేదు. అప్పుడే నరుకు బిగించావటయ్యా;

ఖాసిం — హారే; మాకీంయేంటీతఖ్వ్యోయ్‌పంత్లూ హమేషా మాకీ పీనా. సోనా ఖానా జనానావుండ్వాలా సేంభాగుం

నవాబ్‌సాయెబ్లూ పాడుగావుంటే ఫకీర్సాయిబ్లూ నస్తే పీర్ సాయెబూ నీకీకూడా సర్కాహాల్వాటూలేదూకొంచెం.

భవా — ఛీ. ఛీ. నేను బ్రాహ్మణుడను సాయెబూ.

ఖాసిం — అరే; వోబాత్ నికాల్దేవ్ యాక్ మైభీ తెరీ మాఫిక్‌ఖాత్ బొమ్మకూ దేఖ్ లియా; ఏక్‌హాత్ మేబుడ్డీ ఏక్‌హాత్మే అడ్డీకాబొమ్మక్ హైఆఅజ్ కల్ లమాందున్యామే.

భవా — సరేకాని, ఈమధ్య చింతామణియింట్లో నువ్వుకాస్తనిషా మీదుండగా నగలేమోపోయినాయన్నివుకాయింది. నిజమేనా ?

ఖాసిం — (తనలో) అరే! ఈఖబర్ యీడికీకూడా యెలాగాతెల్సింది [ప్రకా॥] అరేభాయ్! మేంతాగి అలాగా హామ్కన్న మాట నిబ్ధం. కాని మాక్ పోయ్ని జగాఅదీ నద్.

భవా — కాదని నీకేమి దాఖలా !

ఖాసిం — దాఖలాకాక్యామార్; పిచేశ్యాహమ్‌నాతుంకూమాలుంహై పిచ్ఛే చింతామణీ ఆయా.. హమ్‌కూ భాత్ ఖుషీకీయామై. చింతామణీ ఘుస్సాగయా సోచఖత్ మేమెరాహాత్ మేకుఛీ భీకూక్‌నహీంచోలాధా ఔర్ క్యాకమాలుం హోతా (తన) ఇలాగా వుంటావుంటే యీపంతుల్ యెధ్వా నవాళ్ళయేస్తాడు వహీలె ఇదర్ సెచెల్‌జానా. (ప్రకా॥పంతులూ కొంచెం పనీవుందీ యెల్లీవస్తాం సలాం.

భవా — సలాముకేమిగాని శ్రీహరిపాలా దొంగముండ జాగ్రత్త.

ఖాసిం — కుచ్ పర్వానహీం భాయ్.

(నిష్క్రమించును.)

వాసుదేవమూర్తి గారిగది.

[వ్యాధిగ్రస్తుడై పరుండిన వాసుదేవమూర్తి ప్రక్కనభాగవతముచదు
వురాధ ప్రవేశము]

రాధ—[విచారముతో] అయ్యయ్యో! మాటలాడుచునే మరలకన్నులుమూసినారు. పుత్రునిచ్చెంగలబెంగ యీమహాత్మునెంత వఱకుఁదెచ్చినది! ఇట్టితండ్రిగారిమీద వారికింతైన దయ లేదుగదా!

గీ. శుంఠయైనను గాంచపరాన్నుఁడైన
నార్జనంబున నిరుపేదయైన రోగ
పీడితుండుఁగృతఘ్నుఁడాస్వతుండైన
తనయుఁగని తండ్రిశాంతినిదాల్పఁగలఁడె?

ఇరుగమ్మసాయములేదు. పొరుగమ్మసాయములేదు. నడియేటిలో కాపురము! పైన భయంకరమగు రాత్రి; సంతతవర్షధారను ఈరాత్రి యెట్లుతెల్లవారునో యేమియుఁదోపదు. పదికబుర్లంపినను బదులుదేరరాలేదు. తుదకు తండ్రిగారి యవసానకాలమందైనను దగ్గఱనుందురో లేదో; లోకనింద కొంకమూల లోలోనకుళ్ళి చావవలసివచ్చుచున్నది.

వాసు—ఊ ...ఊ...అమ్మాయీ; అబ్బాయి రానేలేదుగద;

రాధ—దూరముగద; ఈపాటికివచ్చుచుందురు. తొందరపడవద్దు.

వాసు—కన్నకొడుకుచేతినీళ్ళు......కలువే......మైనవి...అమ్మాయీ; నీచల్లనిచేతితో......వుద్ధరిణెడు మంచితీర్థము...నోటఁబోయుమమ్మా;......

రాధ—మామగారూ! మంచితీర్థమెందులకు;......మందేపుచ్చుకొన గూడదా;

వాసు—ఊ......అమ్మాయీ; ఇక నేనేమిసౌభాగ్య మనుభవించుటకు......బ్రదుకవలెనని......మందులుత్రాగవలెను...అబ్బా; ఊ......ఊ......

రాధ—మీకిప్పుడువచ్చిన తక్కువయేమున్నది; మీరు మహారాజులే

వాసు—నామహారాజరికము...మంటగలిసినట్లేయున్నదిలే; ఎందులకు వచ్చిన బ్రదుకమ్మా నాది; కన్నకొడుకునకు కానివాఁడనైతినిగదా; దిక్కుమాలినముండ నిక్షేపమువంటి కుఱ్ఱవాని నిలువున విషము పోసినదిగదా?

రాధ—[తనలో] ఈయనచిత్త మీసమయమున స్త్రీసంసార విషయములపైకిఁబోనిచ్చి దుఃఖింపనీయగూడదు. [ప్రకా॥]మామగారూ; భాగవతము చదువనా;

వాసు—ఊ......చదువమ్మా; చదువు.

రాధ—గజేంద్రమోక్షము. సగముచదివి నిలిపినాను తరువాయి చదివెదను.

వాసు—ఊ......

రాధ—(చదువును)

మ. తనువేంచేయుపదంబు పేర్కొనఁడనాథ స్త్రీ జనాలాపముల్
వినెనోముఁద్రిచ్చులుగ్రమ్మఁచ్చిలించిరోఖుఁబుల్ వేవప్రపంచంబులన్
దనుజానీకము దేవతానగరిపై దండెత్తెనో భక్తులం
గనిచక్రాయుధుఁడేడి చూపుడని ధిక్కారించిరో దుర్జనుల్

మ. తనవెంటన్ సిరిలచ్చివెంట, నవరోధవ్రాతమున్, వారివెం
టనుఁ బక్షీంద్రుడు; వానివెంటను ధనుఃకౌమోదకీశంఖచ

కృనికాయంబును, వానివెంట ధ్వజనీకాంతుండు రావచ్చి రొయ్యన వైకుంఠపురంబునం గలుగువా రాబాల గోపాలముగ

వాసు—ఓహోహోహో;... ఎంతభక్తవాత్సల్యము. ఎంతప్రేమ అబ్బా; అబ్బాయికావాత్సల్యమున నరవీసమైన లేదుగదా;

రాధ—అదుగో; వచ్చినారు. [లేచును]

వాసు—[ఆతురముతో సగము లేచి] ఎవరు? అబ్బాయియేనా? ఎడీ? యేడీ?

[బిల్వమంగళుండు తడిబట్టలతో ప్రవేశించును.]

వాసు—నాయనా; వానలో తడిసి వచ్చితివికాబోలును.

బిల్వ—నామాటకేమిలెండు గాని, అన్నికబురులేలపంపితిరి.

వాసు—నాయనా; ఏలపంపితివని యడిగెదవేమిరా. ఏలపంపితినో యెఱుంగవా తండ్రీ! నా ప్రాణము లీరాత్రి నిలుచునట్లులేదు. కాశిలో చచ్చినను, కన్నకొడుకుచేతిలో చచ్చినను...సమానము......నీచేతి తులసినీళ్ళకాశపడి...కబురంపితినిరా;

బిల్వ—మీకేమియు ప్రాణభయము లేదు. మీరు సహస్రమాన జీవులు.

వాసు—ఎందుకు నాయనా; ఇంకను బ్రతుకవలెను. నీవినాశములింకను చూచి యానందింపవలెనా.

బిల్వ—మీరు లేనిపోనిభ్రమలుపడి చెప్పుచుమాటలు తలకెక్కి జ్వరసన్నిపాతమున బ్రలాపించుచున్నారు. నాకేమియు వినాశకాలమురాలేదు.

వాసు—నాకొకరు చెప్పవలెనంటరా. నీయోగ్యత కండ్లారఁ జూచుట లేదా. నోటిలో నాలుకలేనిబిడ్డ, తిట్టినను నన్నుగాదనిపోవు నిల్లాలు. అట్టిధర్మపత్నినే నీవు బ్రాతిచెప్పనుపలె పరిత్య

జించితివిగదా; ఇంకేమికావలె నీనాశనమునకు...కులకాంతకంటనీరొలికిన కులక్షయముగాదంటరా; ఊ...... ఊఁ......ఊఁ.........[ఆయాసపడును]

బిల్వ—ఇట్లు లేనిపోనివిషయముల నాలోచించుట కారంభించియే మీరు ప్రాణములమీదికి దెచ్చుకొన్నారు నెమ్మదిలకాయాసపడెదరు. నిద్రపొండు.

వాసు—ఇంకను నాకు నిద్రయేలా? ఇంక నాకు పెద్దనిద్దురయే...... పాపిష్టిలంజ; ఏమేమి మాయగుమందులు నూరి తలకెక్కించినదో!......

బిల్వ—అదే; అదేకూడదన్నది. నన్ను దూషింపుడు సహింతును. కాని దానిని మాత్రము పల్లెత్తుమాటనవలదు. అదియెంతమంచి గుణముగలదో మీరెరుగరురా; మీరుప్రాణములమీదికి వచ్చినదని కబుర్లురాగా నన్ను తొందరపెట్టి బంపినదేకాక మరలశరీరమున నెట్లున్నదో వెంటనేవచ్చి చెప్పవలెననియు మీరువచ్చుదనుక నిద్రపట్టదనియు, కన్నులలో వత్తులుపెట్టుకొని కూర్చున్నది. అది మీవిషయమట్లు పాకులాడుచుండగా మీరునాకది మందులుపెట్టినదని మాకులుపెట్టినదని, తిట్టిదిగబారబోయుచున్నారు; మీకీను మీరినంతట నుండియు కోపము మీరిపోవుచున్నది. దిక్కుమాలిన వార్ధకము.

రాధ—[స్వగ] అయ్యొయ్యో; మరలనీయన యీరాత్రియే చింతామణియింటికిఁబోవ సంకల్పించినారు కాఁబోలును. పడవవానిని రేవులో లేకుండజేసెదను [నిష్క్రమించును]

వాసు—నాయనా; నేనుచింతామణినేమన్నను, నిన్నేమన్నను, ఈరాత్రియేకదా; ఈరాత్రిగడచిన నేనెవ్వరో మీరెవ్వరో; ఇటు

గూర్చుండి నాప్రశ్నల కుత్తరమిమ్ము. వత్సరమున కెన్ని దినములు.

బిల్వ—వత్సరమునకు దినములు మున్నూటరువదియైదే?

వాసు—దినమునకు నిమిషములు?

బిల్వ—అరువది

వాసు—నిమిషమునకు క్షణికములో?

బిల్వ—అరువది [విసుగుతో] ఇదేమిసోదె? మీకిప్పుడీ యర్ధరాత్రి యింతకన్న మంచిసంభాషణము తోపలేదా; సన్నిపాత ప్రలాపములాగున్నది?

వాసు—ఓరి శుద్ధమూర్ఖుడా; ఇది సన్నిపాతప్రలాపమటరా; నీజీవితము నందలి యొక్క క్షణిక మందైన నీమంచిచెడ్డల నాలోచించు కొంటివటరా; ఎన్నినాళ్ళు కన్నులుమోసికొని యిట్లు గుడ్డితిరుగు తిరిగెదవురా?

బిల్వ—మీ కెందుకీ యారాటము; ఈశ్రమ!! మీ పాటియాలోచనము నాకునుగలదు.

గీ. వసుధ జనులకు ప్రాయమువచ్చువరకె
పితరుల హితోపదేశముల్ ప్రీతిసేయు
నాపయిన పెద్దలగువారలనవసరముగ
నీతులనుదెల్ప నెంతయురోతసేయు?

వాసు—అవునురా; పడుచుదనపుదుర్మదము తలకెక్కినప్పుడు నానీ రాతులునీకు రోతలుగాక ప్రీతులెట్లగును; దుర్మార్గుడా;

[రాధప్రవేశించును]

వాసు—అయ్యోయ్యో; అనుగుణరాశివంకగన్నెత్తి చూడనైనఁజా ఘుము. ఎట్టిసౌందర్యరాశి నేటిపాలు చేయుచుంటివిరా?

మల్లెపుదండను మారణము చేయుచుంటివిగదరా! కులభ్రష్టుఁడా!

రాధ—(మామకు నమస్కరించి) మామగారూ! ఊరకుండుడు !! నావిషయమై విశేషముగ మాటాడి వారి కాగ్రహ మేల గలిగింతురు ! నాగీత యిట్లుండగా నెవ్వరేమి చేయుదురు

వాసు—వింటివా!—ఆమధురవాక్కులు—నీహృదయము దారువా? పాషాణమా !!—కరుగదేమిరా కఠినచిత్తా !!

బిల్వ—మీయిష్టము వచ్చినట్లు తిట్టుకొనుడు మితిమీరిన పిదప నాకును సాధ్యముగాదు చింతామణిపై నాచిత్తమును మరల్ప నీతరముగాదు.

వాసు—(కోపముతో) తరముగాదా ! అట్లైన దగిన ప్రాయశ్చిత్త మగునులే—తొందరపడకు—నీవిట్టి నిర్భాగ్యుడ వగుదు వని తొలుతనే తెలిసికొని నాయాస్తి యంతయు రాధ. పేర నిదివరకే వ్రాసి రిజిష్టరీ చేయించితిని .....బిడ్డా ! రాధా ! ఇటురమ్ము. నాతలక్రింది కాగితముల నిటు తీసి యిమ్ము.

రాధ—మామగారూ ! మీ రాయన కోపమును మితిమీర జేయు చున్నారు !

వాసు—తీసి యిచ్చెదవా లేదా?

రాధ—(ఇచ్చును.)

వాసు—నాకుబిడ్డవైన నీవే! కొడుకవైననీవే? వీడు నాకొడుకుగాడు నాకొడుకు గాని వాడు. నాయాస్తిని భోగస్త్రీల కర్పించు టకు నేనొప్పుకొనును. ఇదిగో గైకొనుము. [ఇచ్చును]

రాధ—సర్వస్వాతంత్ర్యములతోడనే యిచ్చితిరా?

వాసు—ఆ ;

రాధ—అట్లయిన నాకు మీరిచ్చిన యాస్తిని నాభర్తగారికే యిచ్చెదను...నాథా ; ఇది నాయాస్తిగాదు. మీదే కనుక మీరే గైకొనుఁడు. [ఇచ్చును]

బిల్వ—ఛీ ఛీ ! స్త్రీధనపరిగ్రహము చేయునంతటి యధముఁడ ననుకొంటివా ; [గైకొని చింపివేయును.]

వాసు—[ఆవేదముతో] బిడ్డా; బిడ్డా ;; ఎంతపనిచేసితివి;ఎంతపనిచేసితివి నిక్షేపమును నేలపాలుచేసితివిగదా;...అబ్బా;గుండెలలో బరువు......ఆయాసము... శ్రీకృష్ణా...శ్రీకృష్ణా

[ప్రాణములు విడచును.]

రాధ—[ఏడ్చుచు] అయ్యయ్యో; మామగారి ప్రాణములు పోవుచున్నవి. రండు శరీరమును నేలపై నుంతుము.

(ఇద్దరును దింపుదురు)

బిల్వ—[శోకముతో తండ్రిపై బడి] హాతండ్రీ; పుత్రవత్సలా; ఎంతలో జీవముల నెడఁబాసితివి?

చ. జనని గతింప బాల్యమున జూచు దయాంన ముప్పతిల్లనన్
బెనిచి తనంతవానిగ నభీప్సితముల్ నసుకూర్చి నాకు నై
ఘనతరశోకభారమున గాలము బాసి చనంగఁ బాడియే
జనక ; భవాదృశుల్ గలుగజాలుదురే భువి నెంతవారికిన్.

రాధ—నాథా; శాంతింపుడు.

బిల్వ—

చ. ప్రతిదిన మించుకంత దనపంక్తికి తిండికి రాకపోయినన్
మతి చెడినట్టులుండి పలుమారులు పిల్చెడు తండ్రి యిప్పుడే

గతి సహియించెనో గణికకై భ్రమియించెడునన్నుగాంచి, యీ
హాతవిధి ! నాపితృవ్యు నుగుణాఢ్యుని నన్నెడబాయఁజేసితే.

రాధ—నాథా ! పోయిన వారికై యెంత యేడ్చినఁ ఫలమేమి పై సంగతి విచారింపుఁడు.

బిల్వ—కటకటా ! ఈయన కెంతలో కాలము చెల్లినది !

[తెరలో మహాధ్వని]

బిల్వ—అమ్మయ్యో ! అంత చప్పుడేమి ?

రాధ—పిడుగు పడినదని తోఁచుచున్నది !

బిల్వ—అమ్మో ! చింతామణికి పిడుగన్న భయముగదా ! (పోబోవును.)

రాధ—నాథా ! ఎక్కడికి ?

బిల్వ—నన్ను వారింపకుము. తెల్లవారునప్పటికి సంస్కారసమయమున వచ్చెదను. ఇప్పుడిచ్చట నాపనిలేదు.

(పోబోవును.)

రాధ—అడ్డముపోయి ఈయర్ధరాత్రమున చచ్చినతండ్రి నింటబడవైచి భయదుఃఖార్తనగు నాడుదానను నన్ను శవజాగరణమున కప్పగించి యరుగుట న్యాయముకాదు. న్యాయముకాదు.

బిల్వ—త్రోసివేసి—ఇప్పుడు చింతామణిని చూడకున్న నేనును తండ్రిగారితోపాటు గావలసినదే ? నీవప్పుడు వైధవ్యమునుభవింపలేవు.

(నిష్క్రమించును.)

అనుబంధము ౬

రాధ—(గుండెలు బాదుకొనుచు) శ్రీమన్నారాయణ ! ఎంతనిర్దయ ! ఎంతసాహసకృత్యము ! ఎంతభయంకరస్థితియందు వదలిచనినారు ? అనాధనైన నాకిప్పు డాధారమెవ్వరు? ఓదుష్ట శాకినీ చింతామణి బ్రహ్మరాక్షసీ ; నిక్షేపమువంటి నా కాపురమునకు నీవెక్కడ దాపురమైతివే ! కులటా ? సంసారవృక్షముల మూలనాశనముఁజేయ దాపురించిన వేరుపురుగులైన మీజాతి సర్వనాశనమగుటెన్నఁడోకదా ! తల్లీ ! భరతమాతా ! పవిత్రురాలవైన నీకడుపున నీపాపసంతానము పుట్టుటకు మాబోటి కులకాంతలేమిపాపం చేసికొనిరి. మహాసాధ్వీరత్నములకు జన్మస్థానమైన నీమహాత్తరగర్భవారాశిని బృందావనమువంటి నీపుణ్యక్షేత్రములం దీగంజాయిమొక్కల నేదురాత్ములు నాటిపోయిరి. ఈవెన్నపూదిగిన విషఘుటికలను పిసుకుచు చూచువారు లేరా ? ఈనారీపిశాచములను నాశనము చేయువారు లేరా? ఈమహామారులకు మరణమొక్కసారి రాదేమి ? తల్లీ ! భరతమాతా ! నీకడుపున నీదుర్దశ బాపలేని, నిర్భాగ్యసంతానము పుట్టుచుండ నెట్లోర్చితివి ? గాజులదాల్చు బానిసల నెట్లు కనిపెంచ సాహసించుచున్నావు. పవిత్రములగు దేవాలయములలో పరమోత్కృష్టములగు వివాహ వేదికలలో నీపాపపురాశులను ఈయెంగిలిపీకుదానలను ఈసుఖరోగకళేబరములను చేరనిచ్చి బూతుపాటలు విని పుణ్యప్రదర్శనము లనుకొను పాపాత్ములను పల్లార్పకున్నావేమి ? ఈనిర్భాగ్యజాతిని నిర్మలముగ వివాహకృత్యమునఁ బ్రవేశింపఁజేసి నీయపకీర్తిని తొలగించుకొనుము. (వెం)

నటించి) హా ; హా ; హా ; హా ? నేనెందున్నాను. ఎక్కడికిఁబోవుచున్నాను. భర్తగారెక్కడ ?, అమ్మో ! పడవవానిని లేకుండఁజేసితినిగదా ; పాపాత్మురాలను. పతియేమైరో ; (పైకిచూచి) ఎవరది ? ఎవరది ? మామగారా ; అయ్యో ; వచ్చుచున్నాను. వచ్చుచున్నాను. భర్తగారి నోడదాటించి మీతో నంబరవీధికి విమానముపై వచ్చెదను.

(గవాక్షమునుండి క్రింద నదిలోపడును.)

సీనుమారి నదిలో కొట్టుకొనిపోవు శవము ఆకాశమున చంద్రబింబము కనబడును.

[బిల్వమంగళుడు ప్రవేశము.]

బిల్వ—(దిశలుపరికించి) ఆహా; ఎంతభయంకర మీయంధకారము ; కన్నుపొడుచుకొందమన్నను దిశలుగాన్పింపవే ; భయంకర కాదంబనీమధ్యమున రవంత మిణుకుమిణు కనుచంద్రకాంతియే నాకన్నుల కిప్పు డాధారముగానున్నది. పడవవాఁ డెక్కడనుఁ గాన్పింపఁడే ? చింతామణి నాకై వేచియుండు నేమోకదా ; అదిగో ; దూరమున నొకదారుశకలము కొట్టుకొనిపోవుచున్నది. దాని నాధారముచేసికొని యేరు దాటెదను. (శవమును పట్టుకొని యీదుచు నిష్క్రమించును.)

(సీనుమారి చింతామణి సౌధపు నీటిదరిభాగము కనఁబడును.)

[శవము నేటిదరిని వదలి తడిహస్తంతో బిల్వమంగళుడు ప్రవేశము]

బిల్వ—(సౌధమువంక పైకిచూచుచు) అగరె ; నేను జలవేగముచేత—సింహద్వారమువంకకు రాక పశ్చిమద్వారముఁజేరి

తిని. ఇది యెంత సమున్నతము; దీని నవరోహింపనొక్క సోపానమయిన గానరాదే?

(గోడపై నొక కృష్ణసర్పము వ్రేలాడుచుండును)

బిల్వ—(చీకటిలో తడవి కృష్ణసర్పముం బట్టుకొని) భళీ; ఏమి నా యదృష్టము? ఇచ్చట నెవ్వరో పయికెక్కుట కనుకూలముగ నొక పెనుత్రాటిం గట్టినారు; (పట్టుకొని) ఇదేమి? ఈ త్రాడు మెత్తగానున్నది. ఒకవేళ మా చింతామణి నా కొఱకై పట్టుత్రాటి నేమయినం గట్టినదేమో; కానీ; దీనిం బట్టుకొని పైకెక్కెదను.

బిల్వమంగళుఁడు పామునుఁ బట్టుకొని పైకెక్కును. పాము పొట్ట పగిలి రక్తము కారుచుండును.

(తెర వ్రాలును.)

సప్తమాంకము సంపూర్ణము.

చింతామణి.

అష్టమాంకము

—♦ చింతామణి సౌధాంతరము ♦—

[శయ్యపై చింతామణి, నేలపై చిత్రి శయనింతురు.]

చింతా—(నిద్రలో కలువరించుచు) హా; హా!! ఎంతభయంకరము ఎంతఘోరము; హా; హా; యమభటులారా; నన్ను చంపకుఁడు నన్ను చంపకుఁడు తీక్ష్ణములగు మీ శూలముల నేలపై నంతవేగముగ దింపెదరు? నా ధనసంసారము నావలనఁ గూలిపోయె ననుచుంటిరా; కటకటా; మీ వాక్యముల నాలకించిన కొలది యు నా కుత్తిక యో, విషాద మోకళ్లుచున్నది... (ఇంచుక శయినించి ఉలికిపడి మరల కలువరించుచు) అకటా; ఈ యగ్నిస్తంభము లెవ్వరికొరకు. రాక్షసులారా; ఆ ఘోరాగ్నిజ్వాలల సమీపమునకు నన్నీడ్చుకొని పోవలదు... జారత్వమున సంచరించిన స్త్రీపురుషులందఱకును, తుదకిదియే గతియనుచున్నారా; పరమపవిత్రుండగు బిల్వమంగళుని విటునిగావించిన కులటవు నీవే కాదా యనుచున్నావా; నేనే; మహాత్మా! నేనే; నన్ను రక్షింపుము; క్షమింపుము......[ఇంచు

కలయనించి ఉలికిపడి కలవరించుచు]......మరల నాపై నీకాలసర్పముల నేల ప్రయోగింపఁజేసెదరు; మీ రెవ్వరు? మీరు మఱింతవికృతముగా నున్నారే? మీరును యమకింకరులేనా; భవానీశంకరాదులను భ్రష్టులంజేసిన విశ్వాసఘాతుక కృత్యమునకే కాలసర్పములే ఫలముగలిగించుననుచుంటిరా; నిజము నిజము. నాకీప్రాయశ్చిత్తములు కాదగినవే నేను మిగుల పాపాత్మురాలను...... [ఇంచుకకలయినించి ఉలికిపడి కలవరించి దిగ్గునశయ్యనుండిలేచి] కృష్ణా; శ్రీకృష్ణా; ఆపద్బంధూ; దయాసింధూ! నన్నీనరకమునవిడిచి పోవలదు. నిలువుము. నిలువుము (చేతులుజోడించి) (అనుబంధము 6)

శ్లో॥ లీలాయాలలితయా వలమ్బితం
మూలగేహమివ మూర్తిసమ్పదాం
నీలనీరదవికా సవిభ్రమం
బాలమేవ వయమాద్రియామహే

శ్లో॥ వన్దేమురారేశ్చరణారవిన్ద
ద్వన్ద్వందయాదర్పితశైశవశ్చ
వన్దారుబృన్దారకబృన్దమౌళి
మన్దారమాలా వినిమర్దభీరు॥

చిత్ర—కన్నులు నలుపుకొనుచు నిద్రలేచి ఏంటక్కయ్యా; అర్ధరాత్రి రిలేచి అల్లాకేకలేస్తున్నావేంటి?

చింతా—చూడవే; చిత్రా; నాగుండెలిప్పటికినిఁ గొట్టుకొనుచున్నవి

చిత్ర—ఎందుకక్కయ్యా; సాయిబుబావయ్యమైనా సారాదాగొచ్చావేంటి?

చింతా—ఓసి యజ్ఞానురాలా! నీవింకను మనదిక్కుమాలిన సంసారచర్యలనే మరల స్మృతికిఁ దెచ్చుచున్నావు! నేనిప్పుడు స్వప్నమో నిజమో చెప్పలేనుగాని యనేకలోకములందిరిగి వచ్చితిని. అదిమాత్రము నిజము.

చిత్ర—నిద్రబోతా యేలోకాలు తిరిగావక్కా?

చింతా—వెఱ్ఱిదానా; నిద్రలోననే నాకుశ్రీకృష్ణదేవుడు ప్రాయశ్చిత్తముం గల్గించినాడు.

సీ. కొందఱు గదలుచేఁగొని పాపినీ; నిన్వ
ధించెదమని బెదరించువారు
భయదాగ్నిశిఖలనుఁ బ్రజ్వలింపఁగఁజేసి
హంతక మృతినందు మనెడువారు
కాలసర్పంబులఁ గరపింతుమంచు, పై
బడి భీషణంబుగఁబల్కువారు
కనులకు దుర్భీతిఁగల్గించునాకృతుల్
వివిధరీతులనుఁజూపించువారు
నైన యమకింకరులమధ్యమందు శిఖి
బర్హిపింఛమువాఁడు దేవప్రభుండు
మందహాసాంకితాధర సుందరుండు
నైన గోపాలమూర్తి నాకభయమిచ్చె;;

చిత్ర—వోత్తేమరి కనపడ్డేమి;

చింతా—అమాయకురాలా; అనేకమన్వంతరములరణ్యములఁదపము చేసినయోగీశ్వరులకేతన్మూర్తి దుర్లభమయ్యెను. మనబోటి వారికిఁ గాన్పించునంటే;

చిత్ర—ఇప్పుడేదోయిచ్చాదన్నావుగా; మరి

చింతా—కృష్ణా; ఈపాపాత్మురాలికేలగాన్పింపవలెనని సంశ

యించియా అంతలో నంతర్హితుడవైతివి;

శ్లో. ప్రణయపరిణతాభ్యాం ప్రాభవాలంబనాభ్యాం
ప్రతిపదలలితాభ్యాం ప్రత్యహం నూతనాభ్యాం
ప్రతిముహు రధికాభ్యాం ప్రస్నువల్లోచనాభ్యాం
ప్రభవతు హృదయేనః ప్రాణనాథః కిశోరః

చిత్ర—అక్కయ్యా ; అక్కయ్యా;;

చింతా—[నిద్రయే] హే ; కృష్ణా ; సకలచరాచరసృష్టికిమూలకారణుడవై సమస్త జగంబును బోషింప, బెంప, లయింప కర్తృత్వమును వహించి, నీవు లేవనువారికి కలడని నిరూపింప, కలడనువారికి లేడని నిర్ధారణ చేయుటకు లీలామానుషరూపమేగదా కారణము. రూపము లేక—నామమంతకన్నను లేక—క్రియ కందక, కర్తవు గాక, హర్తవుగాక, జగమను రంగస్థలమున మాయానటకుల నటనచిత్రముల జూచి ఆనందింపక, చింతింపక, మాయామోహముల దగుల్కొన్న యీవీరుల జూచి—ఈపందల నుపలక్షించి—ఈమాయయందు దగుల్కొన్న దద్దమ్మలగాంచి—నాటకమాడించుచున్న నీమాయను కనుగొనుటకు తెలిసికొనుటకు—మునల్మానులల్లాయనియు, హిందువులు దేవుడనియు ఆంగ్లేయులు గాడ్డనియు, నోటికివచ్చినట్లు చేతులకందు వఱకు తెగవ్రాసి, యీనామత్రయములను త్యజింపక, మోసపురాలను కరగింపలేక, పాపపంకిలములగు యేడు నదులయందును మునుగుచు, తేలుచు, సౌధాంతరముల సకలసుఖముల ననుభవించుచు, ముందురానున్న విపత్తుల

దెలిసికొనక. తానే సకల సామ్రాజ్యదిగంతవిశ్రాంతకీర్తిపరిపూర్ణుడనని, యెగిరిపడుచు, భగవంతుండవగు నిన్నుగాంచలేక, యీనామత్రయములనే భూషణములుగా [illegible] పరుల కుపకారముజేయుట మహాపాతకమనియెంచి, ఉపకారమున కపకారము ప్రత్యుపకారముగా నెంచి జేయు దురాత్మర్ధుల రక్షింప శిక్షింప నీవే గతివి—ఆర్తత్రాణపరాయణా! అనాధరక్షకా ! పాహిమాం యనుట పాపమైతే—నుశిక్షితుండవనుట కష్టమైతే—ఈమాయామోహితులగు నరులు నిన్ను కనుగొనుట యెట్లు ? నమస్కరించుటెట్లు ? భవబంధముల త్రెంచుటెట్లు ? యమపాశములకు జిక్కకుండ తమ పాశముల ద్రెంచుకొనుటెట్లు ? మహాతపస్సుజేసి గాని కనుగొననేరని నిన్నుం గాంచి ధన్యనైతిని ! ధన్యులలో ధన్యనైతిని. పాహిమాం రాధేకృష్ణ.

శ్లో. తరుణారుణకరుణామయ విపులాయతనయనం
కమలాకుచ కలశీభర విపులీకృత పులకం
మురళీరవతరళీకృతముని మానస నలినం
మమఖేలతి మదచేతసి మధురాధర మమృతం.

చిత్ర—ఓయమ్మో ! మాయక్కయ్యకు మతోయింది.

(తలుపు చప్పుడగును .

చింతా—బయట నెవరో చూడు.

చిత్ర—[తలుపు తీయగా తడిబట్టలతో బిల్వమంగళుడు ప్రవేశము]

చింతా—వర్షముచే తడియుచు వచ్చినారా యేమి ?

బిల్వ—వర్షముచేగాదు—ఏటి నీదుటచే నిట్లు గావలసివచ్చినది గాని నీ కిందాకటి పిడుగుల కేమయిన భయపడితివా ?

చింతా—ఈసందేహముతో నింటివద్దనున్న తండ్రిగారిని వ్యాధితో [illegible] చక్కవచ్చితిరా ?

బిల్వ—[illegible] ఎదువకముందే ఆయనగారు నన్నీప్రపంచమున విడిచి [illegible] చనినారు.

చింతా—(విచారముతో) శ్రీరామచంద్రా! ఎంతఘోరము వింటిని. అట్లయిన నివ్వు డేమి తొందర యని వచ్చితిరి ?

బిల్వ—నీకు విడుగన్న భయ మని

చింతా—ఛీ ! ఛీ ! ఎంతటి లజ్జారహిమయిన ప్రత్యుత్తరము.

ఆ. తండ్రి స్వర్గమునకు దరలె మహాంధకా
రప్రపూర్ణమైన రాత్రివేళ
ఘోరవర్షధార గురియుచునుండగ
వేశ్యకొఱకు కొంప వీడివచ్చె.

ఇంతకన్న ఘోర మింకేమున్నది......సరేకాని, మీవస్త్రములన్నియు నారక్తపు మరకలేమిటి ?

బిల్వ—[చూచుకొని] ఏమో ! నాకమితాశ్చర్యముగానున్న దే ! ఉండుండు—నాకొక సంగతిజ్ఞప్తికివచ్చుచున్నది ! ఏటిలో పడవ వాడు లేనందున నొకదారు శకలము నాధారము చేసికొని యీదుచు వచ్చితిని, అవలక సరిగా మీపశ్చిమద్వారమునకు వచ్చినది. ప్రహారీగోడను చూడ బహుళోన్నతమయియున్నది. ఎక్కివచ్చుటకేయాధారమును లేకపోగా గోడను తడిమిచూచితిని ? ఆచీకటిలో నొకపట్టుత్రాడు నా చేతికితగిలినది. దానింబట్టుకొనియెక్కి దాటిచక్కావచ్చితిని. నేనంతకన్న నేమియు నెఱుంగను.

చింతా—మీకా కామాంధకారమప్పుడు కన్నుల నిండియున్నందున

నదిపట్టుత్రాడనుకొంటిరి కాఁబోలును అంతేకాని యచ్చట పట్టుత్రాడెక్కడిది? అదేమోచూచివత్తమురండు (దీప ముంగొని యిద్దరుపరిక్రమింపగా పూర్వోక్తమగు సర్పదృశ్యము కనబడును)

చింతా—అమ్మయ్యో! పట్టుత్రాడు గాదు భయంకరసర్పము.

బిల్వ—గట్టిగాఁబట్టుకొని దాటి గర్భవిచ్ఛిన్నముచేసినను కాటువేయకుండుట నా అదృష్టమే! అబ్బా తలంచుకొనిన తనువున కిగుండెలు ఝల్లుమనుచున్నవి. ఈసర్పముపొట్ట పొట్లవంటువలె పగిలి నెత్తురుకారుచున్నది.

చింతా—సరేకాని, మీమాటపై నాకింకొక సందేహము తోచుచున్నది మీరాయంధకారమునఁ గన్నులుతెలియక దారువో యొకమరేవస్తువోయని నామది తల్లడిల్లుచున్నది. దానినిఁ గూడఁ జూచివత్తమురండు. (యిద్దరుపోయి చూడగా శవము కఁనబడుచున్నది.)

చింతా—అమ్మో; ఇంకేమున్నది! శవము!

బిల్వ—ఆ! ఆ! ఎవరిది!! (చూచితలపట్టుకొని) హా! పరమేశ్వరా; ఇంకేమున్నది. (మూర్ఛిల్లును.)

చింతా—మహాభాగా! అట్లుమూర్ఛిల్లితిరేమి? లెండు. లెండు.

బిల్వ—హా! దైవమా; నోరారనది చెప్పుచునే యుండగా చేతులార గొంతుకోసితిని.;

చింతా—ఎవరు? ఎవరు?

బిల్వ—ఇంకెవ్వరు?

చ. ఎవతెను నీవయిన్ వలపు హెచ్చయికన్నుల గాంచనైతినో
యొవతె సుదీయదోషమున నెప్పుడు శోకమునందు నందెనో

యువతి, ధరిత్రినాదగునదృష్టము చేత లభించె దారఁగా
పవిమల గాత్రిరాధయిటువంటి యవస్థనుగాంచె నాకునై.

చింతా--శ్రీమన్నారాయణ! ఎంతపాపపురాత్రిదాపురించినది! ఈరాత్రి మనకు తెల్లవారదుకాఁబోలు. మహాత్మా! ఈమె కీదురవస్థ యేలవచ్చినది.

బిల్వ—తండ్రిశవమునకు దన్ను కాపుంచి పోవుటధర్మము గాదని నాకడ్డము రాఁగా, నేనువినక పడద్రోసిఈని వచ్చితిని. తరువాత దుఃఖమునుభరింపలేక దూకినదికాఁబోలును.

చింతా—హరిహరి! ఆడుది, యొంటిగ శవజాగరణమెట్లుజేయఁగలదనివిడిచివచ్చితిరి. మీకేల యుక్తాయుక్తములు తెలియకపోయెను. మీరింత వెఱ్ఱివారైతిరేమి?

బిల్వ—ఈపాగ్రియంతయును నీమూలముననే యొత్తినది.

చింతా—పలుకుక్కలుగఱికిన యీకక్కసకూటిపై పండితులగు మీకును వ్యామోహమేకల్గెనా! స్వామీ!

బిల్వ—అదేమి అట్లనుచుంటివేమి?

చింతా— మీకిప్పుడు నిజముజెప్పెదను మీతోడ సంబంధముగలుగక పూర్వము మీవంటివారు నాకనేకులైరి. అందరనన్ని విధముల నాశనము చేసి మిమ్ములనిప్పుడు సంపూర్ణముగ నాశనము చేసితిని. విటులందరును నన్నుఁబిలిచి వీడియమునుమ్మివేయు పీకుదానులుగా మా నోళ్ళు-నరకములంగరును నోటనిడికల్లుదాగు కల్లుపాయలు మా పెదవులు-జారులువిశ్రాంతినందు చావిళ్లుకావా మాయురోజభాగములు - చమురజిడ్డుతో నసహ్యములగు మామొగములను చంద్రబింబములనిపునులుకట్టిన మాకనుగొలకుల బుస్సులని చీమిడికారు మాముక్కులను, తిలపుష్పములని వాలూర్పులనువాడికోరలని

చొల్లుకారుపెదవులను సుధాసంయుతములని, పాలతిత్తులను బంతులని కంపుతోడల నంటికంబములని చీదకాళ్ళనుచివుళ్ళని రక్తమాంసపురీషమూత్రయుక్తంబగు నీపాత్రనుబంగారుబొమ్మయనియు జ్ఞానహీనులగు సతీరతివ్యామోహబద్ధులు వర్ణింతురుకాని, మానిజాకృతులు పిశాచాకృతులుగావా; మహాత్మా; ఒక్కక్షణము నిలువఁబడుఁడునా నిజరూపముంజూపెదను. [నిష్క్రమించును.]

బిల్వ—[స్వగ॥] కటకటా నేనెంతదురాత్ముఁడనై కులభ్రష్టుఁడనైపోయితిని.

గీ. సకలశాస్త్రార్థముల్ జదివినాఁడ
పూజ్యతమమైన కులమునఁబుట్టినాఁడ
తుదకుఫలమేమి? జనకుని సుదతిఁగూడ
చంపుకొంటి నాజ్ఞానంబు నసుసిపోను.

ఈగణికపై తుచ్ఛమోహము నన్నింత కీల్బొమ్మనుఁజేసి యాడించినది

గీ. కల్పలతవోలు కులకాంత గల్గియుండ
పాత్రకులాడితి జెముడుకంపలకునేను
తుట్టెపురుగులు వానిని తొలచుటరుదె?
రతియొగతియును విటుల దుర్భిక్షమెకాని.

ఆహా; ఎట్టిమహాలక్ష్మికి హీనమైన మృతిగలిగించితిని.

సీ. ఎంతసంపదయున్న నింతేనియాత్మగ
ర్వమునందకున్నట్టి వరచరిత్ర
అన్నపూర్ణనుబోలి యహంబర్థుల
దనియింపఁజూచెడు ధన్యశీల
పరిచారకులకు నేపని నియోగింపక
దయజూచుచుండు సద్ధర్మవిత్త

మనసారఁ బండుగను బుట్టినింటికే
గక నన్ను సేవించు ఘనసుశీల
ధర్మవేద్యమైన గడువిద్వాంసురాలు
నూటికిం గోటికినిలేని నోముపంట
కటకటా నిరాదరణంపుకత్తి చేత
ఘోరముగ నేన నతిగొంతు గోసినాఁడ.

అదిగో ! చింతామణి వచ్చుచున్నది. కానియదియేమిభీభత్సాకారము నామెంజూచిన పేరిమయు మారుభీతిఁగల్గుచున్నది.

(వికృతాంగియగు చింతామణి ప్రవేశము)

చింతా—మహాభాగా ; మావేశ్యల నిజాకృతియిదియే. మీకన్నులను మోహింపఁజేయు వేషములన్నియు పైపటారములు.

బిల్వ—(కన్నులుమూసికొని) హరిహరీ; నీరూపమింత యసహ్యము గానున్నదని నేనెఱుంగను తల్లీ ; నీవు నామాతవుగాని, నాతివిగావు.

(పాదములంబడి)

అనుబంధము 7

మ. జననీ, కన్నులుమూసి మోహమున, దుస్సాంగత్యముల్ నమ్మి, దు
ర్గుణవృత్తిగ నింతకాలమును సద్గోష్ఠి న్విసర్జించి నీ
ఘనవాక్యాంజనుధారనంబునలె వేగన్విచ్చితిం గన్నులన్
నుగతింగల్గగజేసినావు గురుతన్ శోభిల్లినావమ్మరో.

చింతా—మహాభాగా ! లెండు. మీరగ్రవంశజులు, పెద్దలు. నాకు నమస్కరింపగూడదు. మనకిద్దఱకు సోమగోపాలస్వామివారి యాలయము వెనుకనున్న (శ్రీసోమగిరి యోగీంద్రు)ఁడు గురుండుగాఁగలఁడు. రండు. పోదము.

బిల్వ—అమ్మా ! నీచిత్తము నడువుము.

(ఇద్దఱును నిష్క్రమింతురు.)

చింతామణి.

నవమాంకము

[భవానీశంకరుఁడు నీళ్ళకావడితో ప్రవేశము]

భవా—(స్వగతము) నియోగికులమందు నీళ్ళకావళ్లమోయుగతికి పరమాభిమానియైన భవానీశంకరుఁడు నేటికిసిద్ధమైనాడని కులపువారందరును గొల్లున నాడిపోసుకొనుచున్నారు ! ఆహా! పెద్దపులినైన నమ్మదగునుగాని వేశ్యను నమ్మదగునా

ఆ. నోటవెడలునట్టిమాటలు సకలంబు
సనృతపూర్ణములు విషాన్వితములు
తనువునిండియున్న తద్విషానలముల
విటుడు భస్మమగుట వింతయేమి ?

(చిత్ర ప్రవేశము)

భవా—ఎవరది ! చిత్రకాబోలును! ఇది పట్టి యమాయకవుముండ. చింతామణి నన్నొన్నడైన దలంచునేమో అడుగుదునా !! మరెక్కడియాశ ! ఇంకను నాకీదురాశయెందుకు ?

చిత్ర—(విచారముతో) శంకరం బావగారూ ! దండాలండి !

భవా—చిత్రా ! చింతిస్తున్నట్టున్నావు ! చిన్న పెద్ద అంతా బాగున్నారు గదా !

చిత్ర—మీకింకా తెలనేలేదుగామాలున్న. మాయక్కయ్యకు బావగారికికూడ మళ్ళోయి సన్నాసుల్లో కలిశారు.

భవా—ఎప్పుడెప్పుడు ;

చిత్ర—మాయక్కయ్యకు కల్లో మునులాల్లో కిష్టమూర్తి దేవుడూ కనపడితే, నన్నాసిబట్టవేసుకొని కిష్టమూర్తిగారుండే వూరికి పోతానని బయిలెల్లింది.

భవా—ఆహాహా! అంతదుర్వృత్తికింత విరాగము నీశ్వరుడుకల్పించెను గాబోలును ! అట్లయిన నాకుమాత్రమీ జీవయాత్రపై కోరికయేల ? నేనును చింతామణివెంట మధురాపురికరుగుదును ! దూరమున తూలుచు నావచ్చునది కాసింసాహెబువలె నున్నాడు.

[సారాబుడ్డితో తూలుచు ఖాశిం ప్రవేశించును]

ఖాసిం—(భవానీశంకరునిపై తూలుచు వెకలినవ్వునవ్వి) అరేపంతుల్ నువ్వేసంటోయ్ ! పానీకాంగాగ్రపట్కొని యెమర్గుండా వచ్చినావ్.

భవా—మాటచాలా తభావతుగావుంది! ఇంకేమి? చేతులో అత్తరుసీసావదలి అనువైన సారాసీసాదొరికింది నీకేమయ్యా ! ఎలాగయిన సాయెబువేనువ్వు

ఖాసిం—హే—హే—హే—హే—సెప్పానూలేదూ వయ్యా పంతుల్ నీకీవకసాగీ, మేంభాగుంటె నవాబుసాయిబూ, పాడైతే ఫకీర్సాయిబూ, మస్తీ పీరుసాయిబూ, [చిత్రను చూచి] అరేయార్, మాదీమద్దర్ పిఇది సిత్తరాలాగవుంది, యేమేపిత్తరా, కొంచెంసారాకీ మజా దేఖ్ లేవ్ గీ !

చిత్రి—ఎందుకు నీతో ఎదవసరసం. ఏకోపాలి బుగ్గలువిండావుగా; తె లియదూ ;

ఖాసిం—అరే; నీకీతో టీమేంకొంచెం ఖుషీ నేస్తే నువ్ ఘుసాకేస్కుం జేదీయొంద్కే పింజారీ ;

భవా—సాయేబూ; నరేకాని చింతామణి బిల్వమంగళుడూకూడా సన్యాసులలో కలసిపోయినారట విన్నావా ?

ఖాసిం—అరే యొంద్కే అలాగా అవినాక్ మత్లబ్ నీదాగా. తెల్సింది

భవా—జ్ఞానము వచ్చినది కాబోలును.

ఖాసిం—అరే! అరే; అరే; శ్రీహరిమందా మాల్ హంతా లూటు నేసి మాకీపకీర్ని నేసిందవాయ్ ; హదీ ఘుస్సాషేస్కానీ మాకీ దారూగీరూ పీకేపీకే, అభీకామా ఫిక్ పాతల్ హోగయా ;

చిత్రి—బావయ్యగారూ ; సెలవు ?

భవా—వసేచిత్రా ఒక్కనిమిషము నిలబడి నాప్రశ్నకు జవాబుచెప్పు ఖాసింసాయిబుగారిలూటు డబ్బంతా మీఅమ్మేంజేసిందే ; నీవబద్ధం జెప్పేదానవుకావుచెప్పు.

చిత్రి—బావయ్యగారండీ; మాయమ్మతో డూనామాటనమ్మండి. మా అక్కయ్యేమో యెవరిచ్చిన డబ్బు వారికిచ్చేస్తూవుంటే మా అమ్మ పెట్టెలుకాళీజేసి చేతికందినంతమట్టుకు డబ్బేమో దాచేసిందండి. అంతకన్నా నేనేమీ యెరగను. ఎల్తానండి. సెలవు. [నిష్క్రమించును.)

ఖాసిం—[స్వగ] అలేమీకీహిష్డా పైసాపోయింతీకాకుండా ఫానం కూడాగభాయించిపోయింది.

సీ. కంచన్ చలేగయా పంచన్ బనాదియా
దౌలత్ ముఝేహాత్ నేతంమ్మాంగయా
లంచంలియా బడీకంచన్ ఖరాబ్ కియా
దాహూదియా హంతుంపహూపియా
ఫహైచింతామణ్కి బత్లాదియాపిఛే
సోనేకఖాళీ బిచాణాదియా
హామారిశిర్ ఏక్ దం ఘూమాహువామర్నే
వాలాకామాఫీల్ అవ్వల్ నీందుకియా
తబ్ తో బుడ్డి హామారీబల్ దౌలత్ లియా
జుల్మ్రిపట్టీమార్కే బల్ చోనేకియా
నాచిలోక్ నేబల్ హారాంమన్యామేనహి
మైగియా భోగమమ్మోళ్ళమాయ ఘుస్కా
బస్ రెబన్ ఫర్ నహీ జావుం ఇస్కేవాస్తె

[స్వగ] ఏయ్ చొకిడీ కంచెనాక్బాత్ బరాబర్ వుండ్యా లాహంనీ మాటుంపౌతుంది. దీన్కిమాటా నిరుక్ శీదాగా మేం చింతామణికాఘర్మె జాకర్ బుడ్డికానడ్డీ యిగ్గాయే శ్నిదుడ్డానేతయేస్కుంటే మజాఅనీ తలుస్తాక అచ్చా! అన్వల్ రఖంఆలోచనా!

చింతామణీయింట్కి యిపుడేయెల్తాం
శ్రీహరిగొంతూక పిస్కి యేస్తాం
ఇవుడేమెల్తాంమేం యిపుడేయెల్తాం
టిట్టీటిక్కి టిట్టీటిక్కి టిట్టీటిక్కి టిట్టీటిక్కి

[ఎగురుచు నిష్క్రమించును.]

[తెరలో]

శ్లో. అతామ్రపాణికమల ప్రణయప్రతోద
మాలోల హారమణికుండల హేమసూత్రం
అవిశ్రమామ్బుకణ మమ్బుదనీలమవ్యా
దాద్యందనజ్ఞ యరదాభరణం మహోనః

భవా—[యెదుటజూచి] అదిగో దివ్యరాగ్యావతారము; ఆహాహా!
ఈమోహమెంతలో పోల్చుటకశక్యముగ మారిపోయినది;

గీ. పరిగవలువకా షాయవస్త్రముగమారె
తారహారముల్ మేటిరుద్రాక్షలయ్యె
మదనమంత్రము గోపాలమంత్రమయ్యె
యోగకాంతగమారెను భోగకాంత;

చింతా—[ప్రవేశించి] కృష్ణాబృందావన విహారణశీలా! ఎందున్నావు?

శ్లో. నిధింలావణ్యానాం నిఖిలజగదాశ్చర్యనిలయం
నిజావాసంభాసాం నిరవధికనిశ్శ్రేయసరసం
సుఖాధారాహారంసుకృతపరిపాకం మృగదృశాం
ప్రపద్యే మాంగల్యం; ప్రథమమధిదైవంకృతధియామ్॥

భవా—చింతామణీ; ఇదేమిమార్పు;

చింతా—స్వామీ; మీరేనా ; నమస్కారములు; మీకిట్టిమార్పును గలిగించిన పాపినికి పవిత్రమైన మార్పే భగవంతుఁడిప్పటికి గల్పించినాఁడు.

భవా—ఇప్పుడు గతజలసేతుబంధనములో నేమిపని; మాకైన తరుణోపాయముచెప్పి కృష్ణదర్శనము చేయింపలేవా;

చింతా—అంతమాట మీరనఁగూడదు. దర్శనముచేయింపగలవారెవ్వరు. ఎవరికర్మపరిపాకదశ కాలము వచ్చినప్పుడు వారికి దర్శనముకాకపోదు. మీరుగూడ మీయనుభవము ను లోక

లకుచాటుచు వేశ్యాలంపట తనలోకమున నశించుప్రయత్నముచేయుచు, మధురాపురమార్గమున్న బోయితిరేనిభవిష్యన్మార్గము మీకు భగవంతుఁడేచూపును.

భవా—అట్లయిన నిప్పుడే యారంభించెదను! నరసులమని విఱ్ఱవీగు నోచవటలారా ; వినుఁడు.

సీ. లలితనవ్యరూపతా కులకాంతలుండగ
వెలకాంతలనుగోరు వెడగులార;
కులహీనతైనముండలఁదెచ్చి పెంచ, నా
రలఁదలనిడుకొను రసికులార ;
తృప్తినుంతయులేని తిరిపెంపురండల
తలపైననిడుకొను చెడగులార;
దుష్టబుద్ధులకు నెందును మూలమైన రం
డలగీటుదాటని చవటలార ;
యిచ్చకములునమ్మియిప్పువాకిళ్ళమ్మి
లంజకిచ్చు వెంగళప్పలార;
స్వానుభవముగాది చచ్చినవాడును
వేశ్యయిల్లుజొచ్చు నెకలినములు,

సీ. గణికలయంతరంగంబులుగనుగొన
వసుధగామునకైన వశముగాదు
తిన్నఁగావేశ్యల దినవెచ్చములుదీర్ప
గాఁగుబేరునకు శక్యంబుగాదు
ఉర్వివేశ్యాకల్పితోన్మాదమునుమాన్ప
సురవైద్యులకునైనఁదరముగాదు
వెఱ్ఱికుక్కలవంటివేశ్యమాతలనోళ్ళు
గట్టింపబ్రహ్మకశక్యంబుగాదు

స్వానుభవము నాదిసానుల కొంపల
కూల్చువాడు తొలుత జచ్చి మరల
బ్రదుకువానికన్న బహుభాగ్యశాలి యీ
మాట హృదయమందు నాటనిండు.

(నిష్క్రమించును.)

చింతా—ఇప్పటి కొకవనిమైనది; ఇదే సానివాడ—నన్ను గాంచి—నావేషమునుఁ బరికించి—వెరగంది—వేశ్యలు సౌధాగ్రములందు గుంపులై నిలువంబడియున్నారు; వీరికొకసారిప్రబోధించి యిదే మార్గమున బృందావనమునకరిగెదఁగాక ఓజారిణులారా; నావలుకులు శ్రద్ధతో వినుఁడు.

సీ. గణికలై మీరెంత గణియింతమన్న నా
కన్న నైశ్వర్యముఁ గాంచగలరె?
మీరెంత జదివిన ధారుణిలోన నా
కన్న పాండిత్యముఁ గాంచఁగలరె;
మీరెంత నేర్చిన, మితిమీరు గతిని, నా
కన్న నాట్యప్రౌఢి గాంచగలరె?
మీరెంతపాడిన సారతరముగ నా
కన్న గానలహరి గాంచగలరె?
మీర లెన్ని కొంప లారపియున్న, నే
మాపినన్ని యిండ్లు మాపగలరె?
పణ్యవీథికెల్లఁ బ్రఖ్యాతి నల్పిన నాకు
గల్గినట్టి గతిని గాంచరమ్మ;

సీ. ఎన్నికొంపలు నాదు పున్నెంబుచే మాసి
పోయెనో సరిగ చెప్పజాల
ఎందరు కులకాంత లందందు నాదుష్కృ
తులచేత జచ్చిరో తెల్పరాదు

ఎందరు ధనవంతు లీధాత్రిలో ఫకీ
రుల రీతి మారిరో, తెలియరాదు
ఎందరు పుణ్యాత్ము లేడ్చి పుత్రులకయి
యుక్కడంగిరనారొ లెక్కలేదు
ఇంత బ్రదుకు బ్రదికి యంతమునందు నే
బడసినట్టి ఫలము పాపఫలమె
యిట్టి జీవనమ్ము నేల విసర్జింప
రమ్మలార! సత్కృపాత్మలార!!

[తెరలో పెద్ద యల్లరి.]

చింతా—నాయింటిలో వలెనే యున్న దీయల్లరి! అదిగో! చిత్రి యేడ్చుచువచ్చుచున్నది సంగతి యేమో తెలిసికొందును.

చిత్రి యేడ్చుచు ప్రవేశించును.

చింతా—ఏమే! చిత్రీ! ఏడ్చెదవు?

చిత్రి—కొంప మునిగింది. ఇంకేముం దక్కయ్యోవ్!

చింతా—ఏమే యది?

చిత్రి—అమ్మ గదిలో యున్నపెట్టికా తొంటరిగ కూకోని, రూపాయిలూ నగలూ—లెక్కెట్టుకుంటావుంటేనో—యెదననుంచి యెదవ కాశింసాయి వొచ్చి పొడిచేశా డక్కడ?

చింతా—ఆ! ఆ! నిజమేనా?

చిత్రి—నిజంగానక్కయ్యా! అమ్మ సచ్చిపోయింది!

చింతా—విచార మేమున్నది! జేసిన పాపముల కిది ఫలము—ఓపణ్యసోదరీమణులారా! వింటి రాఘోరము! ఈవృత్తి యందు తుద కెవరిగతి యయిన నింతే!

గీ. బోధపరచెను నాకు దుర్బుద్ధు లెల్ల
కొంప లెన్నిటినో మాపె ఘోరముగను

తుదకు మాయమ్మ తానేమి తోడుకొనుచు
నరిగె సాహెబు చేతి దుర్మరణమె గద!!

చిత్రా! అమ్మ సంస్కారముఁగూడ తుదకు నాతలపయిననే పడినది నీవైన నీవృత్తిలో నుండక పెండ్లియాడి సుఖింపుము. లోపలకు పోవుదము రా.

ఇద్దరు నిష్క్రమింతురు.

నవమాంకము సంపూర్ణము.

✻

చింతామణి.

దశమాంకము

[కాశీపురమునందలి గంగాతీరమునందలి మఠమునందు యోగియగు బిల్వమంగళుఁడు జపముచేసికొనుచు ప్రవేశము]

బిల్వ—శ్రీకృష్ణా ; కృష్ణా ;

‘‘ నైవాపయం నఖలుజతత్రివిచారణీయం
పశ్చాచ్చతురీ జపరానితరాంతథాపి
చేతోమదీయమతసీకుసుమాభాసం
స్మేరాననంస్మరతి గోపవధూకిశోరం॥
క్వాపివీణాభిరారాంవీణాకమ్మృతః
క్వాపివీణాభిరాకిఙ్కిణీనర్తితః
క్వాపివీణాభిరామాన్తరంగాపితః
సజ్జగావేణునాదదేవకీనన్దనః

[తరువాత జలమునకై కలశములనుగొని భవానితోఁగలసి భాగీరథిప్ర]

భవా—చూచితివమ్మా ; చెలీ ; అపూర్వతేజశ్శాలియై యీగంగాతటమున జపముసల్పునీమహానుభావుని ఇతడు సాక్షాత్కారమునఁగదిన వేదవ్యాసమహర్షియని తోఁచుచున్నదిసుమా ;

భగీ—ఔనే ; భవానీ ; మనమీ మహాభాగునకు పాదనమస్కార
మొనరించిన తరింతుముసుమా ;

భవా—అట్టికోరికనీకుఁగల్గినచో నట్లేచేయుదము.

[భగీ॥ భవా॥ చుట్టుదిరిగి నమస్కరించి జలముగొని]

[నిష్క్రమించును]

బిల్వ—[కన్నులుదెఱచి భగీరథినిజూచి మోహోన్మత్తుఁడై]

చ. భళి భళి ; బాపురే ; యిది యపారమనోహరరూపరాశి, ని
శ్చలతవహింపకున్న నిలసంభవమందు తటిల్లతామహో
జ్జ్వలదనురూపకాంతియనిసారెకునెన్నగనొప్పగాదె ! సం
చలనముజేసికన్నులను ఝల్లనిపించె మదీయడెందమున్.

"ఆనందోబ్రహ్మ" యనిపల్కుప్రాపల్కుగిత్తయగునే ; కోటిచింతామణులసౌందర్య మీభామామణికి దీటగునా; ఛీ; అనాగరికుండనై లోకంబున నింతటిసౌందర్యముండునని యెఱుంగక నింతకాలముఁజింతామణియే నారీనాయికమణితలపోసి తల్లడిల్లితిని. తత్కాలికంబుఁగల్గినచింతామణిప్రబోధసంభవవైరాగ్యంబున, నేమోయనుకొనిపండువంటియిహసుఖానుభవముంబాడుచేసికొని యీరీతిసన్యాసినైతిని. [జపమాల నొకవంకవిసరివేసి] ఓమానవసుఖపూరణ కారణమగు జపమాలికా ; దూరముగఁబడియుండుము. నీకునునాకునుఁజుట్టరికము కొలఁదిదినములు మాత్రమే ; [దండమువిసరి] ఓ దండమా! నీవు డాంబికురాలవు. దొంగసన్యాసులపొత్తు చేరుము. పొమ్ము. ఓబిల్వమంగళా. ఈయమంగళవేషముతోనేలతాపత్రయంబులనందెదవు. ప్రపంచానుభవంబులబరితుష్టివహింపుము. భళిరే. ఎంతసౌందర్యము ఎట్టి యువయువనిర్మాణము . ఈమోహనాంగితోడసుఖంబులందేలకున్న నాజన్మమేల కాల్పనా! ఛీ! చింతామణియేల ; దానినట్లే

సన్యాసినైపోవనిమ్ము. (అటునిటుజూచి) ఓహో ! నాదీర్ఘాలోచనకాలమున నామనోహరమూర్తియెందోచనినది వెంబడించెదనుగాక.

[నిష్క్రమించును]

తెరవాలును.

—◆౨ రంగము◆—

[నాగరసేతుగృహద్వారము]

[బిల్వమంగళుఁడు ప్రవేశము]

బిల్వ—ఆసుందరాంగి యీమందిరముననే ప్రవేశించినది. నేనును జపము సేయువానిగతి నటించుచు నీద్వారప్రదేశమున వాసీనుడనగుదునుగాక! [కూర్చుండును]

[భవాని ప్రవేశించును]

భవా—[స్వగ] ప్రతిదినమును భోజనపువేళ నొక్కయతిథిలేకభుజించునభ్యాసముతోనాయజమానుఁడగు, నాగరసేతుగారు నేడెవ్వరు నతిథులు లభింపలేదనియు, వ్రతభంగముగాకుండ వీధిలోనికరిగి చూడవలసెందనియు నాకానతియిచ్చిరి. [అటునిటుఁజూచి] ఓహో! ఏమినాభాగ్యము! నేనును నాయజమానురాలగు భగీరథియు భాగీరథీతీరమునఁగాంచినమస్కరించిన పుణ్యాత్ముఁడే యిందుసాక్షాత్కరించెను. ఈ వార్తను నాయజమానునకెఱిగించెదగాక!

[నిష్క్రమించును]

బిల్వ—ఆజగన్మోహినివెంటవచ్చినదాసియే బయటకు వచ్చినన్నుఁజూచి తనలోఁదానేమోగొణుగుకొనిలోనికిఁబోయినది. ఏమగునోచూచెదఁగాక! వ్యాసముమదలి కపటభావము ప్రకటముగాకుండ నైన [illegible] కలదుగదా!

గీ. అస్థిరక్తాన్వితమగు దేహపుటపహ్యా
రూపమును దానిపై నచర్మంబుపొదిగి
సృష్టికర్త దేహములనిర్మించినట్టు
యతులదుశ్చింతలకు,గాషాయాంబరంబు.

—:◆నాగరసేతుప్రవేశము◆:—

నాగ—భవాని వచ్చిచెప్పిన పరమయోగి యీతండేయైయుండును. అహా! ఎంతబ్రహ్మతేజముతో వెలుగొందుచున్నాడీతఁడు

గీ. మహిని బాపపుణ్యములకు పర్యఁజేయ
బిట్లుచను దెంచినట్టి మహేశ్వరుఁడో!
సకలనుక్షేత్రములలోన సంచరించు
వ్యాసమౌనియొ శ్రీశుకవర్యుఁడొకొ!!

ఇతనితో సంభాషించి యాహ్వానించెదగాక! [ప్రకాశముగ] మహానుభావా! నమస్కారము.

బిల్వ—ఇష్టార్థసిద్ధిరస్తు.

నాగ—మ. బహువర్షంబుల నాతపఃఫలము దేవా!పక్వముంజెందె,ప్రత్యహానం వర్థిక పాపజాలములు సందగ్ధంబులై పోయె, నీ యిహలోకంబున నన్నుబోల దగు వారేరీ విచారింపగా సహహా!నాగృహలక్ష్మిధన్యయగుభవ్యప్రభావోపేతయై.

అనుదినంబునొక్క యతిథి పంక్తినుండక భుజియింపననలవాటులేనివాఁడను. కావున నేఁడు నాగృహంబున భుజించినను ధన్యునిఁ జేయ వేడెదను.

బిల్వ—ఓహో; అసాధ్యమగు కోరిక కోరితివిగదా;

నాగ—ఎందుచేతస్వామీ;

బిల్వ—సర్వవిధములచేతను నీకోరిక పరమాసాధ్యము ఏమందువే?

గీ. అతిథులకునిడి భుజించు నట్టివ్రతము
గల్గునీవలెనాకును గలదువ్రతము
కానియది సాధ్యమగునదికాదుగాన
పొగలవలసెను నీకయి పుణ్యపురుష.

నాగ—మహాత్మా; అట్టిసందేహముమీకెంతమాత్రమునువలదు దేహి యనువారికి నహి, యను స్వభావముఁగలవాఁడు నాగరసేతు కాఁడు కోరుకొనుడు. నాయర్థాంగమునైన నిచ్చెదను.

బిల్వ—వెర్రివాఁడా; మాటవరుసకు నివట్లంటివిగాని యదియేనీకు ప్రాణఘాతియగునని తలంపవైతివి.

నాగ—అయ్యా; ఏదినాకుప్రాణఘాత?

బిల్వ—నీవాగ్దానమే?

నాగ—అదియేది;

బిల్వ—అర్థాంగినైన నిచ్చెదనంటివి. నీయర్థాంగియే నాకుఁ గావలసినది.

నాగ—(స్వగ) ఆహా; ఎంతప్రమాదముకలిగినది! సన్యాసివలెనటించి యీదుష్టుఁడెట్టికోరిక కోరినాడు. ఇప్పుడేది మార్గము.

బిల్వ—అయ్యా; ఏదియో దీర్ఘాలోచనచేయుచుంటివి?

నాగ—పరమమునీంద్రులగు మీవంటివారికి పాపచింతతగునా! పరకాంతలు తల్లులనిభావింపదగిన పరమపుణ్యస్వరూపులుగదా మీరు; ఇదేమికోరిక;

బిల్వ—నేనుతొలుతనే సంశయించితిని అట్టి నన్ను బలాత్కరించిప్ర దయగతమగు కోరికనెరింగి యిప్పుడిట్లు నిరుత్సాహపరచిన నీకన్నపాపాత్ముఁడు గలఁడా; పొమ్ముమహాత్మ. నీవెక్కడ పరులకోర్కులు దీర్చుటెక్కడ; తొల్లికృతయుగంబున సత్య

హరిశ్చంద్రుడుండెను ఆతడుగాక భువిలో సత్యవాక్యాచరణము సేయువారు వేరుగలరా;

నాగ—ఆహాహా! యెంత యన్యాయమునకుఁ బాల్పడుచుంటివి? ఓ ఋష్యాకారవ్యాఘ్రమా! నీకీపాడుప్రేతలీల దాపురించెను. పరకాంతారతియొక వ్రతమనుచుంటివా; నీవు రాక్షసుడవు? గాల నిక్కువము నివికావు.

బిల్వ— దానవిమాయచేతగాదనక, తిట్లుసాగించితివా! ఛీ;నీయింటనొక క్షణమైన నిలచినపాపము.

[వెడలబోవును.]

నాగ—(స్వగ) సహజముగ దేవతలు నరుల ననేకముఖంబుల శోధింతురు. ఈతఁడొకవేళ నట్టివాడేమో; ఎరుగక నేనేపారబడుచుంటిని గావలయును. [దగ్గరకేగి] మహాత్మారండు. మీకోర్కెఁ దీర్చెదను.

బిల్వ—అట్లయినపద.

[ఇద్దరు నిష్క్రమింతురు]

(తెరవాలును.)

మూడవ రంగము.

—•నాగరసేతు పూజామందిరము•—

(పూజయందున్న భగీరథియు, పూవులందిచ్చు భవానియు

భగీ—భవానీ! అమ్మహాత్ముఁడు మన సింహద్వారమునందేయుండెననియును—భర్తగారి నటకుఁ బంపితి ననియుఁ జెప్పితివి గాదటే!

భవా—ఔనమ్మా; ఈపాటికి వచ్చుచుందురు.

భగీ—చిరకాలమునుండియు, నాహృదయమును పీడించుచుండిన కొన్ని వేదాంతవిషయ సందేహములను మహాత్ముల నడిగి తీర్చుకొనవలయునని యూహించుచుంటిని. నేడు నాకోర్కె తీరునేమో సుమా;

భవా—అమ్మా; నీభర్తగారు వచ్చుచున్నారు

భగీ—(నిలువఁబడును)

[నాగరసేతు ప్రవేశము.]

నాగ—(స్వగ) ఆహా; ఈసాధ్వీరత్నముతో వచింపరాని యీమాట నెట్లు చెప్పుదును ?

సీ. అణుమాత్రమైన నాయాజ్ఞ నుల్లంఘించి
చరియింపబోనిట్టి పరచరిత్ర
నాదర్శనంబె సంతత దైవదర్శనం
బుగ నెన్ను కొన్నట్టి పుణ్యశీల !
శ్రీమంతురాలయ్యు సామాన్యురాలి పో
లిక సంచరించిన ప్రకటబుద్ధి
సుందరరూపమ్మె యందరిచేమాత్ర
భావంబుగొన్న యపారసుగుణ
పావనగుణపరిపూర్ణ మద్భాగ్యలక్ష్మి
యైన భాగీరథీసతి నన్యపురుష
సంగతికిఁబొమ్మటంచు నుశ్శాసనంబు
జేయనో? ఎట్లువచ్చు దుష్కృతముగాదె.

కానిమ్ము. కాగలకార్యమెట్లును గడువశక్యముకాదుగదా ఈయతిమమ్ముఁ బరీక్షింపవచ్చిన భగవంతుడైనచో భయము నందబనిలేదు. కానిచో, నాసతికి దనపాతివ్రత్యమే ధర్మకవచము. [సమీపించును]

భవా—దేవీ; నీహృదయేశ్వరుని వదనము కళావిహీనమైయున్నటులున్నది చూడుము.

భగీ—నాథా; నమస్కారము. మీవదనమేల విచారమును సూచించుచున్నది.

నాగ—తగినంత హేతువుండుటచేత.

భగీ—అట్టిబలవత్తరహేతువేమైయుండునో.

నాగ—నీవు విచారము వహింపనిచోఁ జెప్పెదను.

భగీ—అదినావిషయమా ?

నాగ—కాక, నావిషయమైనచో నాకేలవిచారము ?

భగీ—నావిషయమైనమాత్రిము మీరు విచారమేల ? నేనొకటియు మీరొకటియునా ?

నాగ—అట్లయిన నిశ్శంకతో వచింతునా ?

భగీ—అనుమానమేల ?

నాగ—దైర్యవంతవైన నీవాక్యమే నాకు వచింపసాహసముఁగలిగించుచున్నది. ఆయతీంద్రుడు నేడు దుష్టబుద్ధియై నిన్నభిలషించినాడు. ఈపాపవాక్యమును దెలుపజాలకయే పలవించుచుంటిని.

భగీ—ఇంతేకద ఇందులకేలసందేహము.

గీ. ద్రౌపదీసతీమానప్రదాతయైన
యట్టి గోపాలమూర్తి దిక్కగునయేని
నిలచునాదుసాధ్వీత్వమే యలతఁగొని
శాంతినందుఁడు మీరు విశ్రాంతలీల.

నాగ—అట్లయిన నేనాతనిఁ బ్రవేశపెట్టెదను. [నిష్క్రమించును]

భగీ—భవానీ; ఆయోగినత్తమునర్చింపదగిన పదార్థములనిందు సమకూర్పుము.

భవా—నిష్క్రమించును.

[బిల్వమంగళుఁడు ప్రవేశము)

బిల్వ—తనలో—ఏమికారణమోకాని,

గీ. హృదయముగలించె తనువు నిస్పృహతఁగాంచె
గుండెలదరఁగజొచ్చె సిగ్గుమదిపెంచె
మానసమునదుశ్చింతలుమాసిపోయె
రహిని భాగీరథిమందిరంబుజొరగ.
ఇంతదూరమువచ్చి యిప్పుడుతల్లనేల చూతుముకాక;

భగీ—[నమస్కరించి) మహాత్మా ఇట్లుదయచేయుము [తలమీదను న్న మేలిముసుంగు నేలపైఁబరచును]

బిల్వ—(ఆశ్చర్యపడి) సుదతీ; సుందరమైన యాజిలుగుదువ్వలువను ధూళిధూసరితమేలచేసెదవు?

భగీ—మహాశయా; పొఁబడితిని. క్షమింపుము. మీమహాత్మ్యమునకుఁ దగునత్రుమును వేయఁజాలక పోయితినని, తలంచుంటిరికావలయును యింతకన్న నధికైశ్వర్యవంతురాలను కాను మన్నింపుము.

బిల్వ—(స్వగ) ఈవెలఁదిభాషణములు విపరీతములుగానున్నవే

భగీ—అయ్యా; నాకుబహుకాలమునుండియు మనంబునగొన్నిసందేహములు వీడించుచుండెను, తండ్రివంటి తమసాన్నిధ్యమున వానింబాపుకొన నెంచితిని. దయతో సెలవిచ్చెదరా;

బిల్వ—మానినీ; వేదాంతసార మెరింగినవాఁడకాను నేను వచ్చినపని వేరు. దానిందీర్చి నీపతి వాగ్దానమును నిలుపుము.

భగీ—నేనెరుంగుదును. మహాత్ములు నిగర్వశిరోమణులగుచేత, మే

మేమియు నెరుంగమందురు ....దానికేమి; నా సందేహములు తీరినవెనుక మీకోరికల నవశ్యము తీర్చెదను.

బిల్వ—అట్లయిన నీసందేహములేమి;

భగీ—దేవా; జనులుమూత్రపూరితమగు నీదుష్టదుర్గంధ శరీరము నుదాల్చినను, పరమేశ్వరుఁడు సుందరముగ నీకనులకు దోఁచుచర్మముచే లోని యసహ్యతంగప్పి, లోకులకన్నుమాయుటకుఁగల కారణమేమి?

బిల్వ—సృష్టిబాహుళ్యముకొఱకై యుండును.

భగీ—సృష్టినిర్మాణమే ఈశ్వరోద్దేశమగుచో, మానవునకొక్క ధర్మపత్నియే చాలుగదా; భగవంతుఁడీ మానవప్రేమమును బహుకాంతామణులపై బ్రవర్తించుచు స్వేచ్ఛఁబొనంగుటకు హేతువేమి?

బిల్వ—తుచ్ఛమైనకామము కాఁబోలును

భగీ—ఇది యీశ్వరునిపొరపాటగునా కాదా;

బిల్వ—[తనలో] ఈమోహల్పులు నా చిత్తోద్రేకమునుపూర్ణముగ నణచినవి.

భగీ—మహాభాగా; మాటాడరేమి?

బిల్వ—ఔను పొరపాటే.

భగీ—ఈమానవదేహములెంతయునసహ్యములో చూడుఁడు

(భగీరథిమారి అస్థిపంజరమువలె కనఁబడును.)

బిల్వ—(భీతినంది) కటకటా; ఎంతభయంకరము;

గీ. చటులతరభీమమై పిశాచంబురీతి
మారెభాగీరథీశుభాకారమెల్ల
నదమలాకారమస్థిపంజరములీల
దోచుచున్నది విభ్రాంతి దొలఁగిపోవ.

[స్వగతము) ఛీ! ఛీ! నేనెంత తుచ్ఛమోహోన్మత్తుఁడను నాకన్నులెండిపాపిష్ఠికన్నులు! ఇవి యుండుటచేఁగదా విరాగినగు నేను మరల విటుఁడనై పోయితిని. చాలు—నేత్రభ్రాంతి యికచాలు. భాగీరథింజూచి తల్లీ! తల్లీ!

భగీ—(యథారూపమంది) నేనెట్లయితిని! మహాత్మా; నేనునాప్రశ్నలకు ప్రత్యుత్తరముల నందితిని కాని మీకోర్కెలెరింగింతురా?

బిల్వ—అమ్మా; నాకేమికోర్కెయుండును. నేనుభిక్షార్థిని కనుక అడిగెదను. నాకురెండుసూదులు దయతో నొప్పింపగలవా?

భగీ—అట్లేయిచ్చెదను. (నిష్క్రమించును)

బిల్వ—స్వగతము—ఛీ; ఛీ;; పాపిష్ఠికన్నులారా; మీకుష్టసహాయముచేతనే నేను తొలుతనుండియు చెడితిని.

సీ. మీమూలమునగదా కాముకుండనగుచు
చింతామణిగృహంబుఁజేరుకొంటి
మీమూలమునగదా కోమలాంగిని కూడ
జడబుద్ధినయి నేనెచంపుకొంటి
మీమూలమున గదా సిగ్గులచనిపోఁడొ
జనరుఁ గోటినాని చావుగంటి
మీమూలమునగదా పాపదృష్టిముచేత
భగీరథినిఁగూడఁ బాలుపడితి
కటకటా; మిమ్ముననిమ్మనే కానిపనులు
చేసితినహానిములు మీరుజేసినట్టి
మేలు నాకేమియున్నది మీరు నాశ
మైనగాని సుఖింప నియ్యవనినేను.

——భగీరథి సూదులతో ప్రవేశము——

భగీ—సూదులనిచ్చి—ఇవిగో స్వామీ; మీరుకోరినవస్తువులు,

బిల్వ—గైకొని—తల్లీ; నీకు నమస్కారములు; మహాదానమొనరించి పుణ్యముం గట్టుకొంటివి. జయ్ శ్రీగోపాలకృష్ణాజయ్.

జయ్—[పాడుచుకొని] శ్రీకృష్ణ కృష్ణా; కృష్ణా; కృష్ణా;

భగీ—అయ్యయ్యో; యతీంద్రా! ఎంతపనిజేసితివి! ఎంతపనిజేసితివి! ప్రమాదమునల్పితివిగదా! నాథా నాథా!! యతీంద్రుడు ఘోరకార్యమాచరించినాడు. రండు. రండు.

—♦కేకలు వేయుచున్నది♦—

—♦నాగరసేతు—భవాని—వేగముగ ప్రవేశము♦—

నాగ—దేవీ! ఏమైనది? మహాత్మా! ఏమైనది! ఆ దేనికి కన్నులందు రక్తస్రావమగుచున్నది! ఏమైన ఘోరము నల్పితివా!

భగీ—నన్ను రెండుసూదులిమ్మనికోరి, వానిని కన్నులలో గ్రుచ్చుకొన్నాడు

బిల్వ—కన్నులుకనపడక వెదకుకొనుచు—మహాత్మా; నాగరసేతూ; నేను భిక్షుకుడను; నీయింటికిభిక్షకై వచ్చితిని. సాధ్వియగునీ భార్యనేగోరగా రెండుసూదులనిచ్చినది. నిన్ను వేడుకొనుచున్నాను. మధురాపురమునకు దారిజూపి పుణ్యముగట్టుకొమ్ము హాకృష్ణ—హాకృష్ణా; అబ్బా; కన్నులుపోట్లు పొడుచుచున్నది. నాగరసేతూ నీపేరుచెప్పుకొని భజనచేసికొందును రెండుచిరతలనిమ్ము. కృష్ణ కృష్ణ; హారేకృష్ణా రాధా కృష్ణా;

నాగ—చిరతలందెచ్చి—ఇంతసాహసమేలచేసితిరిస్వామీ;

బిల్వ—హా; హా; ఇప్పుడు ధన్యుడనైతిని. అయ్యా; మార్గముచూపవా;

నాగ—ఇటు—ఇటు—జాగ్రత్త

బిల్వ—చిరతలువాయించుచు—కృష్ణా; కృష్ణా; రాధాకృష్ణా;

—♦అందరునిష్క్రమింతురు♦—

నాలుగవ రంగము.

మధురాపురమార్గము.

చింతామణి యోగినీవేషముతో ప్రవేశము.

చింతా—కృష్ణా! రాధాకృష్ణా!! ఎచటనున్నావు? ఎన్నడు నాకింక దర్శన మిచ్చెదవు?

ఉ. వెన్నల గోపకాంతలను వేడుకగోరెడు చాపలంబుతో
గన్నులబెళ్కుతో నగుమొగంబున వ్రాలు చలాలకాళితో
దిన్నసిపల్కుతో ముడిచిదిద్దిన గొప్పశిరోజపాళితో
నెన్నడు నాదు కోరికలు దీర్చుచు నా కనుపించువాడవో

నలుదిశలు వెదకి వానివనట వినుచు—ఏమి! నేనింత యున్మత్తనైతిని. అదె వేణునాదము కర్ణరసాయనముగా వినంబడుచున్నది! ఇదె ప్రపంచ మెల్ల గోపాలకృష్ణమయము!

శా. చూడంజూడ మనోహరాకృతి గనంజోద్యంబుగా బాలకుం
డాతుండె ముందట గాగిలింతునని డాయం జిక్కడారీతినే
క్రీడించున్ దిశలందు నిండి యిలను నటీద్వంద్వమే సాక్షి యీ
జాడన్ ముజ్జగమంబ బాలమయ మాశ్చర్యంబునా కెంతయున్

—♦కృష్ణుడు వేణువు నూదుచు ప్రవేశము♦—

చింతా—ఇదె! నా బాలగోపాలకృష్ణుడు! ఎన్నాళ్ళకు సాక్షాత్కారము గలిగెను! కృష్ణా!

ఉ. మారుడొ కాక యంబుధికుమారుడొ మానసలోచనామృతాకారమొ, మాధురీగుణవికారమొ, మంజులవాక్ప్రవృత్తిప్రియాసారమొ! నాదుజీవమణిసారమొ, లేక మరేమిచిత్రమో
దీరెడు బాలభావమున మెచ్చులుగుల్కెడు నాదు చూడ్కికిన్

ఉ. నీలఘనాభమయ్యు నతినిర్మల వేణువినాదజీవమై
...టిల్ల తాలకలోచనతారకమై ప్రసన్నతో

ద్వేలముఖేందుమండల నవీనవిలాసకలాకలాపమై
బాలుని లీల వచ్చి కనుపట్టె మహాద్భుతతేజ మియ్యెడన్.

(దగ్గరకు వచ్చి) కృష్ణా! ంధారిమణికివలె నాకొక మధురాధరచుం
బన మీయవా? [ముద్దిడబోవును]

కృ—దూరముగ నరిగి—అనేక సహస్రవిటాధరచుంబితమగు నీపాప
పూరితాధరమునా నేను తాకుట ! ఛీ ! కులటా ! పా
ప్మావల!! అదృశ్యమగును,

చింతా—హా! కృష్ణా! అపన్నునగు నన్నువిడిచిపోయితివా ! నాకింకను
పాపపరిపాకకాలము రాలేదు కాంబోలును.

నిష్క్రమించును.

ఐదవ రంగము.

గుడ్డి బిల్వమంగళుడు పాడుచు ప్రవేశము.

బిల్వ—

శ్లో॥ చింతామణి ర్జయతు సోమగిరి ర్గురుర్మే
శిక్షా గురుశ్చ భగవాన్ శిఖిపింఛమౌళి
యత్పాదకల్పతరుపల్లవశేఖరేషు
లీలాస్వయంవరరసం లభతే జయశ్రీః.

శ్లో॥ మధురం మధురం వపురస్యవిభో
ర్మధురం మధురం వదనం మధురం
మధుగన్ధి మృదుస్మితమేత దహో
మధురం మధురం మధురం మధురం.

శ్లో॥ మందంమందం మధురనినదై ర్వేణుమాపూరయన్తం
మన్దం బృన్దావన భువిగవాంచార యన్తం చరన్తమ్
ఛన్దోభాగే శతముఖముఖధ్వంసినాం దానవానాం
హన్తారం తం కథయ రసనే గోపకన్యాభుజఙ్గమ్.

ఆరవ రంగము.

[ఒకయడవిలో కొందరుఋషులు తపస్సుచేసికొందురు.]

(చింతామణివచ్చి వారిదగ్గర కూర్చుండును.)

(కృష్ణనారదులు దూరమున ప్రవేశింతురు.)

కృ—నారదా! లోకమున ననేకులు భక్తులవలెనటించుచు జగద్వంచ
నము చేయుచుందురు సుమా !

నార—స్వామీ ! అందన్నృతమేమున్నది.

కృష్ణ—యిప్పుడుమనము నిజభక్తులు బయల్పడుటకై కొంచెముపరీక్ష
చేయుదమా !

నార—ఎట్లుపరీక్షచేయుట ?

కృ—చూడుము. నేనుదరబాధనటింతును. నీవాభక్తులకడకరిగి శ్రీకృష్ణ
దేవుఁ డుదరబాధగ్రస్తుడై, ఎవరైనను తమ వక్షస్థలమునందలి
యుష్ణరక్తమునిచ్చినచో జీవించుననిచెప్పుము. పిదపసంగతి
తెలియును.

నార—[ఋషులనుసమీపించి] అయ్యలారా! శ్రీకృష్ణదేవు డుదరబాధ
చేపీడింపబడుచున్నాడు.

ఋషి—అట్లయిన నేమందువు?

నార—ఎవరైన పుణ్యాత్ములు తమవక్షస్థలమునందలి రక్తమునిచ్చి
నచో బ్రదుకును.

ఋషి—ఎంతబొంకుబొంకితివిరా ! తుంటరీ !

2వ ఋ—ఏమీ ! భగవంతుడగు శ్రీకృష్ణునకే యుదరబాధయా !

3వ ఋ—పిల్లికి జ్వరము వచ్చెననుమాటలు నెంచు నేర్చితివి ?

4వ ఋ—మాసమాధిని భంగము చేయ నీవెక్కడదాపురించితివి ?

5వ ఋ—వీనినిక్కడనుంచి యావలకుఁగొట్టుడు.

నార—[కృష్ణుని సమీపించి] స్వామీ ! వారందరును నన్నుచావ
గొట్టవచ్చుచున్నారు.

కృ—భక్తిలేని మూఢుడు. సరే! ఇప్పుడు వారిసమీపముననున్న కాంతనుగోరుము. ఏమనునో;

నార—(చింతామణినిసమీపించి) అమ్మా; శ్రీకృష్ణపరమాత్ముడుదరబాధచే నున్నాడు. ఎవరైనభక్తులు తమరక్తము నిచ్చిన బ్రదుకునఁట?

చింతా—(ఆనందముతో లేచి) మహాత్మా;

ఉ. ఎంతతపంబుఁజేసితినొ కృష్ణునకే రుధిరంబొసంగి శ్రీ
కాంతునిబాధమాన్పిన జగన్నుత కార్యమొనర్పనుంట దీ
న్సాంతము మోదవారిధిఁ బ్రసన్నతరంబయి తేలినాఁడ నే
నంతమునందు టొక్కఘనమా; భగవంతునిబాధతీరగా.

నీపద్దనొక కటారియున్నయిమ్మా. రక్తము నిప్పుడే యొసంగెదను.

నార—[కత్తినిచ్చును]

చింతా—[పొడుచుకొని నేలఁగూలి రక్తమునిచ్చును.]
మహాత్మా; ఇదేరక్తము గైకొనుడు......నేనింకబ్రతుకను.
నాప్రాణములు పోవుచున్నవి? కృష్ణా! ఆపద్రక్షకా;
[కొట్టుకొనును.]

కృ—నారదా; ఈయాత్మ రక్తపాతముచేత చింతామణి పాపములు కడుగబడినవి. పోయిభాషింతమురమ్మా. [సమీపింతురు.]

(బిల్వమంగళుఁడు పాడుచుప్రవేశించును.)

కృ—చింతామణి; నేనుకృష్ణుఁడను. నీభక్తినాకిప్పటికి మెప్పుగల్గించెను. నీకేమికోర్కెలున్నవో చెప్పుముతీర్చెదను.

చింతా—దేవా; నీదర్శనముకొఱకే యున్నాళ్ళుప్రతీక్షించితిని. ఆకో

ర్కెతీరినది. ఇంకేమికావలెను.

కృ—అదికాదు. నీకేమైన నిహలోకవాంఛలున్నవో చెప్పుము.

చింతా—అన్నియుఁదీరినవి కాని, పాపము బిల్వమంగళుఁడొక్కఁడు తరుణోపాయములేక కొట్టుకొనుచున్నాడు. ఆతనికిగూడ ముక్తినొసంగుఁడు.

కృ—అట్లేయగుఁగాక; [బిల్వమంగళుని కన్నులుతుడిచి] బిల్వమంగళా నీవు నేత్రరక్తధారలు రాల్చుటచేతను, చింతామణి వక్షస్థలరక్తమును రాల్చుటఁచేతను, పాపములంబాసి పవిత్రులైతిరి. నాబృందావనమునిదే? దర్శించి జీవితాంతము నాసేవయందుండి తుదకు కైవల్యముంజేరుఁడు.

[సీనుమారి బృందావనము కనఁబడును.

చింతా—

[పాడుదురు]

కృ—

శ్లో. గోధూళిధూసరితకోమలగోపవేశం
గోపాలబాలకశతైరనుగమ్యమానం
సాయన్తనే ప్రతిగృహం పశుబన్ధనార్థం
గచ్ఛన్తమచ్యుతశిశుం ప్రణతోస్మినిత్యం

—కృష్ణుడు ప్రవేశము వేణుగానముచేయును—

బిల్వ—అహాహా; శ్రవణమధురమైన మురళీధ్వని వినఁబడుచున్నది.
నాయనా; శ్రవణమధురమైన మురళీధ్వని వినబడుచున్నది.
నాయనా; నాకు మధురాపురమార్గము నెరిగింపఁగలరా;

కృ—అక్కడనెవ్వరిని దర్శింపనరిగెదవు.

బిల్వ—శ్రీకృష్ణదేవుని?

కృ—మధురలోని కృష్ణుఁడిక్కడలేఁడా?

బిల్వ—ఏమో. నేనెరుఁగను. అట్లు పెద్దలుపచింతురుగదా;

కృ—స్వగతము—కానిమ్ము ఇప్పటికి నీగతియంతే ప్రకాశముగా—
ఇటురమ్మ నా వెంటవచ్చితివేని మధురను దర్శింపఁగలవు.

చేయిఅందించును.

బిల్వ—ఆనందమున నెగురుచు—ఆహాహా; ఏదియో విద్యుచ్ఛక్తి నా శరీరమునం బ్రవేశించినది; ఈబాలకరకమలముసామాన్యముకాదు. మాగోపబాలునిదే; కృష్ణా; కృష్ణా; నన్ను వదలకుము; రక్షింపుము.

కృ—చేయివదలిదూరముగనేగి నవ్వుచుండును.

బిల్వ—ఆహా ; ఇనియైనా నాపెన్నిధానము నన్నువదలి ఇంకనుబిల్వమంగళునకు కర్మపరిపాకము కాలేదా; కృష్ణా ;కృష్ణా;

—పాడుచు నిష్క్రమించును—

శ్లో. కృష్ణానుస్మరణాదేవ పాపసంఘాతపంజరః
శతధాభేదమాయాతి గిరిర్వజ్రహతోయథా.

కృ—బిల్వమంగళా! నీవిఁక మీదలీలాశుకనామమునను బరఁగఁగలవు. సోమగిరిగురు నాశ్రయింబుచే దీక్షాపూర్వమున నీవు భక్తియందు పాడినశ్లోకములన్నియును కృష్ణకర్ణామృతమనుపేరఁ బరఁగఁగలవు. మీకింకేమికోర్కెలున్నవి?

బిల్వ—దేవా! సర్వలోకములకు మంగళంబగు నట్లనుగ్రహింపుము.

కృ—తథాస్తు.

మంగళం

మంధరధర మంగళకర మంగళంబురా
మారసుందరా శ్రీరమేశ భోగివరా

దానభరణ దోషహరణ దానవశేషనాశా
శ్రీరమా, నాయకా జగన్నాయకా
శ్రీనివాస జగదీశా, రాజరా, జేశ్వరాద్యూపరాత్పరా

[తెరవ్రాలును]

దశమాంకము సర్వమును

సంపూర్ణము.

చింతామణి.

అనుబంధము.

శ్రీరాగము—ఆదితాళము.

బిల్వమంగళుడు

సారరహితం, సంసారమందున, పొలతిని సృజియించెబురుషోత్తముడీ॥
ధారుణిలోపల మీరిన స్వర్గము, దానె యిహసంధామమునందున,
పారములేని యీభవసాగరమున, బ్రోకటనౌకయె పడతి యిహంబున,
సతిహితనం, గతిగలనం, సారము ॥సా॥

2 చింతామణి

మోహన—ఆదితాళము

తు మోహమెసంగజని—వరున

దురితము వెలసతి, దుష్కృత మరయగ ॥దు॥
ధనమె నాథుడు తనజీవంబుగ, వీధిన్గాని
యమ్మెడుగాదా, వెలసతి సతియగునా ఆ ఆ ఆ ॥దు॥

3 భవానీశంకరుడు

నాదనామక్రియ—త్రిశ్రగతి

ఎటుల ప్రాణములు భరింపగలనో యీతనువుననే ॥నెటు॥
కటకట! కఠినముగ నన్ను, గంగపాలు జేసినవే ॥న॥

సతికిని దూరంబయితిని, హితులకు భారంబయితి
పరివారలలోన దూ, షణములంద పాలయితి,
సకలమునీచరణములకే సమర్పించి దానుడనై
వికలమతిని నిరాధార, విధినిగంటి, కలువకంటి ॥యె॥

4 భవానీశంకరుడు

వలదు వలదయ్యా యిహసౌఖ్యము.
వెలకాంతలకు జిక్కి వెకలినైతిని ॥వల
కల ధన మెల్లను గణికల కొసగితి
నలసి చరించితినయ్యా వలదు ॥వల
కులమును వీడితి, గుణము బోనాడితి
పలురోగములకు పాలుపడితి వల
తాతలనాటి క్షే, త్రములను బాసితి
ధనము దోసిళ్ళతో దగుల బెట్టితి ॥వల

5 దైలాగు

బిల్వ—ఓసుదతి యాశవదలి కదలుము నగ వదలుమా
వదలుమా గాదు హృదయము దెలసి, వాదము
మానుమా నాతో, వేగమె పొమ్మా ॥ఓ
రాధ—కులసతి నిటు ద్రోసి చనుట గురుతరధర్మంబగునా
వెలసతికయి తండ్రి శవము విడచి చనుట న్యాయమగున
బిల్వ—నాకు న్యాయమగునటంచు దలచితి నిక వదరకుమా,
ప్రకటముగ, బలుకజనదు ॥ఓసుదతి

6 చింతామణి

మూర్తిమంతవలె

గానలోలు గోపబాలు కనులగాంచనయ్యోగా
ఆర్తిబాసి స్త్రీలలోన నధికసుకృతినైతిగా

అధికసుకృతినై తిగా, నే, నధికసుకృతినై తిగా
వ్రేవిమలాంగు, శ్రీరమేశు, పాదరజమునంటగా
భవమువాలెవంబు బాసి, భవ్యచరితనై తిగా
భవ్యచరితనై తిగా, నే, భవ్యచరితనై తిగా॥

7 బిల్వమంగళుడు—కాఫీ—ఆదితాళం

కన్నులు దెఱచితిని, తల్లీ, నీదగు, కారుణ్యామృతసేవనమున॥
ఇన్నిదినంబులు, నిహాసుఖములనే, యెన్నితిఘనముగనిట్టులై తినా
పతి గతియించెను, జనకుడు నీల్గెను, గతి యిక శ్రీహరి
కరుణయె జనని

5645

5645

END OF
TITLE